వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 11, జూన్ 2025 16 పేజీలు



# రైతులు ఈ ఫార్మ్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

## - కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త

ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూని కోడ్)ని కేటాయించాలని కేంద్రం

2వ పేజీలో...

# రామప్పను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని మంగళవారం డాక్టర్ ఎంసిఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ట్రైనీ ఐఏఎస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



2వ పేజీలో...



-ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగుతున్నారా

-మీ మరణశాసనం మీరే రాసుకున్నట్లు

-ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలంటున్న నిపుణులు

# ప్లాస్టిక్ వాడకంతో భావితరాల భవిష్యత్‌కు పెనుముప్పు



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

ప్లాస్టిక్ వాడకంతో భావితరాల భవిష్యత్తుకు పెను ముప్పు వాటిల్లనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగితే వారి మరణ శాసనం వారే రాసుకున్నట్లని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నియంత్రణ కోసం అనేక అవగాహన సదస్సులు చేపడుతున్నా ఎవరికి పట్టడం లేదు. నిత్యం లేచిన దగ్గరి నుండి రాత్రి పడుకునే వరకు ప్రజలు ప్లాస్టిక్‌ను వాడకుండా ఉండలేకపోతున్నారు. ఈ ప్లాస్టిక్‌తో క్యాన్సర్‌తో పాటు అనేక రకాల వ్యాదులు సంభవించే అవకాశం ఉందని ప్లాస్టిక్‌కు ఎంత దూరంగా ఉంటే అంత

2 లో..

# వరి సాగులో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ



-వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-సాగులో ఆలస్యం చేయవద్దు

-ఎమ్మెల్యే దొంతి, కలెక్టర్ సత్యశారద

ఖానాపురం, జూన్ 10, ప్రభాతవార్త

వరి ధాన్యం సాగులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

2 లో..




## ప్లాస్టిక్ వాడకంతో భావితరాల భవిష్యత్తుకు పెను ముప్పు

(మొదటి పేజీ తరువాయి..)

మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డిస్పోజల్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగం ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. ప్రస్తుతం అనేక చోట్ల ఆహారం తినేందుకు, నీళ్లు తాగేందుకు, టీ త్రాగేందుకు ఎక్కువగా డిస్పోజల్ గ్లాసులే వాడుతున్నారు. ఈ ప్లాస్టిక్‌లో మైట్రోసమైన్, బిస్ఫినాల్ వంటి ప్రాణాంతక రసాయనాలు కలుస్తాయని తద్వారా తీవ్ర అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ప్లాస్టిక్ కప్పులో టీ త్రాగినప్పుడు ప్లాస్టిక్‌లో ఉండే మైక్రోప్లాస్టిక్ కణాలు టీలో కరిగిపోతాయి. అవి టీతోపాటు మానవ శరీరంలోకి ప్రవేశిస్తాయి. ప్లాస్టిక్ కణాలు పెగుల్లో పెరుకపోయి జీర్ణవ్యవస్థకు హాని కల్గిస్తాయని, ఇవి డయేరియా వంటి వ్యాదులకు కారణమవుతుందని అంతేగాకుండా కిడ్ని సమస్యకు కూడా కారణం అవ్వొచ్చన్నారు. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు ప్లాస్టిక్, పేపర్ కప్పులు వాడకూడదని అవి బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు. డిస్పోజల్, ప్లాస్టిక్ గ్లాసుల్లో మెట్రోసోమిన్, బిస్ఫినాల్, బార్డ్ ఇథనాల్, డెక్సిన్ వంటి కెమికల్స్ ఉంటాయన్నారు. ప్లాస్టిక్ కప్పుల వల్ల ప్రమాదాన్ని నివారించేందుకు పేపర్ కప్పులు మార్కెట్‌లోకి వచ్చాయని పేపర్ కప్పుల్లో కూడా ప్లాస్టిక్ ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**-మహబూబాబాద్‌లో విపరీతంగా పెరిగి ప్లాస్టిక్ కప్పుల వాడకం:**

మహబూబాబాద్ జిల్లాలో రోజురోజుకు ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోయింది. అడుగడుగున టీస్టాల్ ఏర్పాటు చేసి ప్లాస్టిక్ కప్పులను వినియోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లాకేంద్రంలో విపరీతంగా టీస్టాల్స్‌తో పాటు హోటల్స్‌లలో ప్లాస్టిక్ కప్పులు, గ్లాసులు, ప్లేట్స్ వినియోగిస్తున్నారని దీంతో ప్రజలకు ప్రాణాంతక వ్యాదులు సంభవించే ప్రమాధం ఉందని నిపుణులు అంటున్నారు. జిల్లాలో ప్లాస్టిక్‌ను విక్రయించే హోల్‌సెల్ షాపులు లైసెన్స్‌లు లేకుండా విక్రయిస్తూ ప్రజల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్లాస్టిక్ నియంత్రణపై సంబందిత అధికారులు దృష్టిపెట్టి ప్లాస్టిక్‌ను నియంత్రించి ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

**-మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ వివరణ:**

జిల్లాలో ప్లాస్టిక్ వాడకం పెరుగడం బాధాకరం అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు ఒక యజ్ఞంలా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేలా ప్రత్యేక కార్యాచరణ చేపడుతామని తెలిపారు.

## రైతులు ఈ ఫార్మ్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్ణయించిందని, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. భూమి ఉన్న ప్రతీరైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ జరుగుతుందన్నారు. రెవెన్యూశాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదని, కేవలం రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని, పీఎం కిసాన్ లబ్దిదారులకు తదుపరి విడత లబ్ధిపొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రైతుభరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదన్నారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

# వరి సాగులో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ సత్యశారదలు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు, వికసిస్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతుల రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికి రైతులు సాగులో ముందస్తుగా ఉండాలని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామాల్లోని రైతుల వద్దకు వెళ్లి వ్యవసాయంలో అదునాతన శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన ఫలితాన్ని రైతులకు చేరవేయాలనే ఉద్దేశంతోనే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. రైతులు వ్యవసాయంలో వాతావరణ మార్పులను అనుసరించి అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని ఎగుమతికి అనువైన వరి రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.అల్దాస్ జానయ్య మాట్లాడుతూ రైతులకు ఎగుమతికి అవసరమైన వరి వ్రితనాలను పండించినట్లయితే రైతులు ఆర్థికంగా లాభ పడుతారని అన్నారు. ఆ వరి విత్తనాల్లో ఎనిమిది విత్తనాలు ఉన్నాయని అన్నారు. సాంబమసూరి, 1010, పునాల్‌సన్నం, తెలంగాణ సోనా, 1001, జెఎస్ఆర్ సోనా, హెచ్ఎమ్‌టి సోనా, సిద్ధ లాంటి విత్తనాలు పండించినట్లయితే రైతులు ఆర్థికంగా లాభ పడుతారన్నారు. రైతులు యూరియా లాంటి ఎరువులను అధిక మోతాదులో వాడవద్దన్నారు. నీటి వినియోగాన్ని కూడా సమతుల్యంగా వాడుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో వరి సాగు ఆలస్యంగా చేపట్టడం వల్ల ప్రకృతి వైపరిత్యాలకు రైతులు లోనై నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్, వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ ఉమారెడ్డి, వరి ప్రధాన శాస్త్రవేత్త డా.క్టర్ వెంకన్న, నీటిపారుదల ఈఈ వరంగల్, సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సంపేట కే.దోమార్‌రెడ్డి, కెవికె మామునూరు శాస్త్రవేత్త రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, నర్సంపేట చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మండల వ్యవసాయ అధికారి ఖానాపూర్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి, ఖానాపూర్ క్లస్టర్ ఆశాదీప్, రైతులు పాల్గొన్నారు.

**-భూభారతి రెవిన్యూ సదస్సును సందర్శించిన కలెక్టర్....**

ఖానాపురం మండలంలో కొనసాగుతున్న భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సత్యశారద పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూ సమస్యలను పరిష్కరించేందుకు ఇది ఒక సదవకాశమన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా దరఖాస్తులను స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు.

**-పాకాల ఎకోటూరిజంగా అభివృద్ధికి ప్రతిపాధనలు సిద్దం....**

పాకాలను ఎకో టూరిజంగా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాధనలు సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సత్యశారద, జిల్లా అటవీ శాఖ అనూజ్ అగర్వాల్‌తో కలిసి క్షేత్రస్థాయిలో నర్సంపేట రేంజ్‌లోని పాఖాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటి పార్కును, బట్టర్ ట్రాకింగ్, సైక్లింగ్, పగోడాలను పరిశీలించి పాకాల సరస్సులో బోటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో రవికిరణ్, డిప్యూటి ఎఫ్ఆర్‌వో అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

(మొదటి పేజీ తరువాయి..)



ఈ సందర్భంగా ఆలయ మండపంలో ఈవో బిళ్ళ శ్రీనివాస్ శేషా వస్త్రాలతో వారిని సత్కరించారు. అనంతరం ఆలయ విశిష్టత, చరిత్ర ను టూరిజం గైడ్లు గోరంట్ల విజయ్, వెంకటేష్ లు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎం సి హెచ్ ఆర్ డి హైదరాబాద్ లో శిక్షణ పొందుతున్న 2024 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ లు తెలంగాణ దర్శన్ లో భాగంగా రామప్పను సందర్శించినట్లు తెలిపారు. ఆలయం అద్భుతంగా ఉందని, శిల్పకళా నైపుణ్యం గురించి వారు కొనియాడారు. వారి వెంట ఎం సి హెచ్ ఆర్ డి అధికారులు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, రెవెన్యూ సీనీయర్ అసిస్టెంట్ రాజు, రెవెన్యూ, దేవాదాయ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశోధన ఒక ఆయుధం

**- కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 10 ప్రభాతవార్త :**

పరిశోధన ఒక ఆయుధం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి జరుగుతున్న పరిశోధక విద్యార్థుల అవగాహన తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజనీతి శాస్త్రంతో పాటు వివిధ సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు గత వారం రోజుల నుంచి ఇక్కడ జరుగుతున్న అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవడం హర్షనీయమని తెలియజేశారు. అదే క్రమంలో ఆధునిక సమాజంలో ఒక సమస్య పరిష్కరించాలంటే పరిశోధక విద్యార్థి పరిశోధన తోనే సాధ్యమవుతుందని, భావితరాలకు ఈ సామాజిక శాస్త్రాల పరిశోధన ఎంతో ముఖ్యమైనదని, పరిశోధన కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన బడ్జెట్ గాని సంబంధిత పుస్తకాలు అందుబాటులో ఉంచడానికి సహాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిశోధక విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా అది పరిశోధన పరంగా, విద్య పరంగా వాటిని పరిష్కరించే మార్గంలో నేను ముందుంటాను అని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న నాకు డైరెక్ట్ గా వచ్చి చెప్పుకోండి అని విద్యార్థులకు మనోధైర్యం కల్పించారు. సామాజిక శాస్త్రాలు సమాజ అభివృద్ధికి కీలకంగా పనిచేస్తాయి కాబట్టి కాకతీయ యూనివర్సిటీలో సామాజిక శాస్త్రాల అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అవగాహన తరగతులకు ప్రధాన వక్తగా హాజరైన విశ్రాంత అర్థ శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్.విజయ కీలక ఉపన్యాసం చేస్తూ విద్యార్థులు ఈ ఆధునిక సమాచార యుగంలో, మానవుడు సేకరిస్తున్న సమాచారం పరిమితులు లేనిది అని అన్నారు. అయితే, సమాచారాన్ని గణనీయంగా ఉపయోగించేందుకు రెండు ముఖ్యమైన పద్ధతులు మనకు సహకరిస్తున్నాయని, అవి కంటెంట్ అనాలిసిస్, డేటా ప్రదర్శన. ఇవి పరిశోధన, విద్య, మాధ్యమం, వ్యాపారం వంటి రంగాల్లో ముఖ్యమైన సాధనాలుగా వెలుగొందుతున్నాయి. కంటెంట్ అనాలిసిస్ అనేది సమాచారంలో దాగి ఉన్న భావాలను, ధోరణులను, లక్ష్యాలను గుర్తించి విశ్లేషించే శాస్త్రీయమైన విధానం అన్నారు. ఇది ముఖ్యంగా పాఠ్యాలు, ప్రసంగాలు, దృశ్యాలు, వార్తలు, సోషల్ మీడియా పబ్లికేషన్లు వంటి కమ్యూనికేషన్ కంటెంట్‌పై వర్తిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా అనేక అంశాలను విశ్లేషించవచ్చు ఉదాహరణకు, రాజకీయ నాయకుల ప్రసంగాల్లో ఎక్కువగా వినిపించే పదాలు ఏవి? లేదా ఒక చలనచిత్రంలో మహిళల పాత్ర ఎలా చూపబడింది? ఇవన్నీ కంటెంట్ అనాలిసిస్ ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు. ఇది రెండు పద్ధతులలో ఉంటుందని, మాత్రాత్మక విశ్లేషణ, గుణాత్మక విశ్లేషణ ఒకవైపు సంఖ్యల ఆధారంగా పదాల లెక్కింపులు ఉంటే, మరోవైపు అర్థవంతమైన భావాల విశ్లేషణ ఉంటుంది. ఇక డేటా ప్రదర్శన అనేది సేకరించిన గణాంకాలను లేదా సమాచారం చూపించేందుకు ఉపయోగించే పద్ధతి. ఇది డేటాను అర్థవంతంగా, స్పష్టంగా ప్రజెంట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వర్ణనాత్మక రూపంలో, పట్టికల ద్వారా లేదా గ్రాఫిక్స్ రూపంలో ఈ మూడు ప్రధాన విధానాలలో డేటాను ప్రజెంట్ చేయవచ్చు అన్నారు. అదే డేటాను మాటల ద్వారా వివరించాలంటే కాలం, శ్రమ రెండూ ఎక్కువగా పడతాయి. అందుకే డేటా ప్రదర్శన ద్వారా దృశ్య ప్రాతినిధ్యం కలిగిన సమాచారం అందించడం ద్వారా తక్షణ అవగాహన సాధ్యం అవుతుంది. ఈ రెండు పద్ధతులు పరిశోధనలకు సూత్రధారాలుగా పనిచేస్తాయి. కంటెంట్ అనాలిసిస్ ద్వారా సమాచారంలోని లోతైన భావాలను తెలుసుకోవచ్చు. డేటా ప్రదర్శన ద్వారా అవి ఇతరులకు స్పష్టంగా వివరించవచ్చు. ఉదాహరణకు, ఒక న్యూస్ చానెల్‌లో రాజకీయ వార్తల కవరేజ్‌ను కంటెంట్ అనాలిసిస్ ద్వారా విశ్లేషిస్తే, ఏ పార్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది.

అదే విషయాన్ని గ్రాఫ్ రూపంలో ప్రజెంట్ చేస్తే, ప్రతి ఒక్కరికీ తేలికగా అర్థమయ్యేలా ఉంటుంది. ఈ సాంకేతికతలు విద్యా ర్థులకు, అధ్యాపకులకు, శాస్త్రవేత్తలకు, పాలకులకు, వ్యాపారవేత్తలకు ఒక గొప్ప సహాయ సాధనాలుగా మారుతున్నాయి. అవి సమాచారాన్ని విశ్లేషించడమే కాదు, దాన్ని పంచుకునే కళను కూడా నేర్పిస్తున్నా యన్నారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, సోషల్ సైన్సెస్ విభాగ డీన్, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు రాజనీతి శాస్త్ర ఇతర సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంచిన బస్సు పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

### .పి డి ఎస్ యు హనంకొండ జిల్లా కార్యవర్గం

*జూన్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హనంకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నయీమ్ నగర్ పెద్దమోరి పైన విద్యార్థులకు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు వంశీకృష్ణ రంజిత్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను విద్యార్థులకు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను నిర్వచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. అలాగే ఈరోజు రాష్ట్రంలో అధిక శాతం విద్యార్థులు వారి కళాశాలలకు పాఠశాలకు రావడానికి ఉపయోగించే బస్సు పాస్ చార్జీలను 20 శాతం పెంచి విద్యార్థుల పైన భారం వేయడమంటే విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి విద్యకి దూరం చేయడమే అని అన్నారు. మహాలక్ష్మి ృ పథకం మహిళలకు బహుమతి అని గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలోని విద్యార్థులు కనబడడం లేదా అని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఈరోజు వరకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా కెసిఆర్ అడుగు జాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నడుస్తుందని అన్నారు. ఈ రోజుకి కనీసం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరు అంటేనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థుల పైన ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని వారు తెలిపారు. తక్షణమే పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించి విద్యార్థు లందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) గా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డానియల్, ఠాగూర్, శంకర్, వెంకటేష్, అన్వేష్ రవి తదితరులు పాల్గొన్నారు.




## ఝాన్సమ్మకు ఘన స్వాగతం

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా నియామకానికి సంబరాలు

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 10*

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు నియమితులవడంపై జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారితో కలిసి నెల్లుట్ల క్రాస్ వద్ద చేరుకున్న ఝాన్సమ్మకు నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వందలాది వాహనాలతో ఊరేగింపు కొనసాగగా, జనగామ నుండి పాలకుర్తి వరకు అడుగడుగున స్వాగతం పలికారు. పూల వర్షం, దీరి సప్పులతో డాన్స్ లతో కార్యకర్తలు సంబరాలను అంబరాన్నంటించారు. పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలతో ప్రాంగణం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మా అత్తమ్మ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి కల్పించిన పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక ధన్యవాదాలు. వారి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుంది, అని తెలిపారు..అదే సమయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ,పార్టీ నన్ను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తాను. కార్యకర్తల సమస్యలపై పూర్తి కృషి చేస్తాను,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వి సజ్జనార్ ను కలిసిన కార్మిక్ సజ్జనార్

*జూన్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మంగళవారం టీ జి ఎస్ ఆర్ టి సి కార్మిక్ సంఘ్ (భారతీయ మజ్దూర్ సంఘ్) ఆధ్వర్యంలో సంస్థ (టీ జి ఎస్ ఆర్ టి సి) వైస్ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ని బస్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలసి రాష్ట్ర నూతన కమిటీ పరిచయం చేయడం, మరియు ఆర్టీసీ ఉద్యోగులు విధి నిర్వహణలో పడుతున్న సమస్యల పై చర్చించి మెమొరాండం ఇవ్వడం జరిగినది. అందులో మ్నుఖ్యగా ఇప్పుడు కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు మీ దగ్గరికి చేరడం లేదు కాబట్టి, ప్రతి డిపోలో కంప్లైంట్ బాక్సలు పెట్టించవలసిందిగా కోరగా, అందుకు ఎం డి సానుకూలంగా స్పందిస్తూ ఈడి కి వెంటనే కంప్లైంట్ బాక్సలు ఏర్పాటు చేయవలసిందిగా మరియు వాటిని అన్నిటిని హెడ్ ఆఫీస్ కు తెప్పించుకొని పరిశీలించి రిపోర్ట్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. ఇప్పుడు ఆక్సిడెంట్ మరణాలకు నష్టపరిహారం చెల్లిస్తున్నట్టుగానే, సహజ మరణాలకు కూడా వర్తించ్చేటట్టు చేయాండని కార్మిక సంఘం కోరగా కార్మికులలో ఒక సర్వే చేసి ఆ దిశగా చర్యలు తీసుకుంటా మన్నారు. రిక్రూట్మెంట్ మీద, పిఆర్సి 2021 మీద కుడా సానుకూలంగా స్పందించారు అని అన్నారు. ఉద్యోగం లో ఉండి పని చేయలేక పోతున్న వారికీ మెడికల్ గ్రౌండ్ లో అన్ఫిట్ ఇచ్చి వారి పిల్లలకు ఉద్యోగం ఇస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బి పి ఎం ఎం జాతీయ ఉపాధ్యక్షులు ఆర్. వి రెడ్డి, టి జి ఎస్ ఆర్ టి సి కార్మిక సంఘ్ అధ్యక్షులు కె. వెంకట చారీ, ప్రధాన కార్యదర్శి ఎర్ర స్వామికుమార్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శోభన్ బాబు తో పాటు వరంగల్ రీజినల్ కమిటీ సభ్యులు వేణు మాధవ్, అమృతరావ్, మోహన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఝాన్సమ్మకు ఘన స్వాగతం

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా నియామకానికి సంబరాలు

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 10*

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి నియమితులవడంపై జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి తో కలిసి నెల్లుట్ల క్రాస్ వద్ద చేరుకున్న ఝాన్సమ్మకు నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వందలాది వాహనాలతో ఊరేగింపు కొనసాగగా, జనగామ నుండి పాలకుర్తి వరకు అడుగడుగున స్వాగతం పలికారు. పూల వర్షం, దీరి సప్పులతో డాన్స్ లతో కార్యకర్తలు సంబరాలను అంబరాన్నంటించారు. పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలతో ప్రాంగణం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మా అత్తమ్మ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి కల్పించిన పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక ధన్యవాదాలు. వారి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుంది, అని తెలిపారు. అదే సమయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,పార్టీ నన్ను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తాను. కార్యకర్తల సమస్యలపై పూర్తి కృషి చేస్తాను,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమీటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**స్యమీక్ష కు ముందు ఆస్పత్రి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**ఇ్యన్ పేషెంట్, ఔట్ పేషెంట్ లకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించిన ఎంపీగర్భిణీలు, బాలింతలను ఆప్యాయంగా పలకరించి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు.**

*ప్రభాత వార్తా సుబేదారి:*

ఆరోగ్య పరీక్షలు, బ్లడ్, ఆక్సిజన్ వంటి అత్యవసర సదుపాయాలు ఉన్నాయో లేవో పరిశీలించారు. 2009 తర్వాత మొదటిసారి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశంగత ప్రభుత్వాలు సమీక్ష సమావేశాలకు దూరం...ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది !! ఎంపీ డా. కడియం కావ్యానుమకొండ జిల్లా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమీటీ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి గార్లతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.



సమీక్ష సమావేశానికి ముందు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆసుపత్రిలోని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్యసేవలు, గదులతోపాటు ల్యాబ్ లు, పలు విభాగాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఐపీ, ఓపీ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలన్నారు. పలువురు గర్భిణులు, బాలింతలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.... 16 సంవత్సరాల తరువాత మొదటిసారి కాంగ్రెస్ పాలనలోనే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. అత్యవసర మందులు, బ్లడ్ హాస్పిటల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపర్చాలని, తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని తెలియజేసారు. పేషెంట్లకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దీలీబీవీ, ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Paddy and Soyabean Certified seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 11.06.2025 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our **website www.indiaseeds.com.** Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 18.06.2025 till 14.00 hrs. and the date of opening technical bid is 08.06.2025 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

Regional Manager
National Seeds Corporation
Secunderabad

No. 1(23)/Mktg /NSC-HYD/2025-26/
Date: 10.06.2025

## ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



రాష్ట్ర క్రీడల డైరెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణా రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 20252026 విద్యా సంవత్సరానికి హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థినీ విద్యార్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని జిల్లా క్రీడల శాఖాధికారి సర్దార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపినారు.జూన్ 7 నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని, విద్యార్థినీ విద్యార్థులు www.tgss.telangana.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ములుగు జిల్లా స్థాయిలో నిర్వహించే ఎంపికలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని, ఐడి acknowledgement ఉన్నవారే ఈ జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందన్నారు.అర్హతలు :ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగు 610 మీటర్ షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సి బిలిటి టెస్ట్ మెడికల్ టెస్ట్ ఉంటుందన్నారు.15 జూన్ 2025 సాయంత్రం 5:00 గంటల వరకు విద్యార్థిని విద్యార్థులు నమోదు చేసుకోగలరని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.పూర్తి వివరాలకు 7330326241 నంబర్ గల చరవాణి ని సంప్రదించాలన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కట్టంగూర్,జూన్ 10, ప్రభాతవార్త

మండలంలోని అయిటిపాముల గ్రామంలో ముందస్తుగా 3నేలల రేషన్ బియ్యం ఒక్కసారి ఇస్తున్న సందర్భంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోదీజీకి అభినదనలు తెలుపుతూ మోదీజీ చిత్రపటానికి గ్రామస్తులతో కలిసి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడాతు ఆందరం దేశరక్షణకై దేశసేవలో ముందుండాలని మోదీ జీ ప్రభుత్వం మనదేశాన్ని 11 సంవత్సరాలలో ప్రపంచం లో మన ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి ఉండేందుకు మోదీజీ పడిన శ్రమ నభూతో నాభవిష్యతు అన్నారు. మోదీజీ సుపరిపాలనలో మహిళా సాధికారత రైతు ధాన్యం కొనుగోలు, పేదలకు ఉచితంగా ధాన్యం కొనుగోలు, ఉచితంగా రేషన్ బియ్యం అనేక పథకాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు. మోదీ జీ చేస్తున్న కృషిని ప్రతి భారతీయుడు తనవంతుగా కృషి చేస్తూ దేశసేవలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండలం బీజేపి అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింగు సుధాకర్ గౌడ్, తాటిపాముల శ్రీనివాస్, పబ్బు వినయ్, సత్యనారాయణ, రామమూర్తి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, జూన్ 10, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ఈరమల్ల చంద్రయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి మృతుడి కుటుంబానికి పంపించిన రూ.5వేలు నగదును ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లు రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి స్వామి, వరికుప్పల ఎల్లయ్య, బక్కతట్ల వెంకన్న (పెద్దగొల్ల), రుద్రారపు లక్ష్మణ్, కొత్త నాగరాజు, చిలివేరు పరమేష్, మహమ్మద్ షరీఫ్, ఆవుల యాదయ్య, మహమ్మద్ రహీమ్, దేశపాక శ్రవణ్, ఆవుల వెంకటేష్, బోయపల్లి రాజు, ఆవుల కిరణ్, మామిడి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన సదస్సు

నకిలీ విత్తనాల బారినపడి రైతన్న మోసపోవద్దు

నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలపై సమాచారం ఇవ్వండి

ఏటూర్ నాగారం పోలీస్ శాఖ





**ప్రభాతవార్త ఏటూర్ నాగారం :** ఏటూర్ నాగారం పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్. టాస్ఫోర్స్ సిఐ రమేష్. ఏటూర్ నాగారం ఎస్సై తాజుద్దీన్. ప్రజలకు రైతులకు. సూచించారు. వానాకాలం సాగు ప్రారంభ మవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకైములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్ ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ములుగు పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఏటూరు నాగారం పోలీసులు స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ అధికారులు. రైతులకు నకిలీ విత్తనాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై పోలీస్ శాఖ ఒ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్తులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. పోలీస్ స్టేషన్ ల పరిధిలో నిఘా పటిష్టం చేయడం జరిగిందన్నారు.ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా 100. ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని ఏటూరు నాగారం పోలీస్ శాఖ వారు తెలియజేసారు. కార్యక్రమంలో సీఐ అనుముల శ్రీనివాస్. టాస్ఫోర్స్ సిఐ రమేష్. ఎస్సై తాజుద్దీన్. వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేయాలి

మదనపల్లి మాజీ ఎంపీటీసీ కోరిక విజయరామ్ నాయక్



**ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :** మదనపల్లి గ్రామంలో నిజమైన లబ్ధిదారుల కాకుండా ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన వారికి ఇండ్ల పట్టాలి ఇవ్వడంపై ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఎంపీడీవో ని కలిసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మదనపల్లి గ్రామంలో 100!! లబ్ధిదారులను గుర్తించడ లో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు విఫలమయ్యారని మాజీ ఎంపిటిసి పోరిక విజయ్ రామ్ అన్నారు.గ్రామంలో ఇల్లు కాలిపోయిన వారిని, వరదలకు ఇండ్లు కొట్టుకోపోయిన వారిని, గత 40 సంవత్సరాల నుండి పరాయిల్లలో కిరాయికి నివాసం ఉన్న వాళ్ళని ఇందిరమ్మ కమిటీ మెంబర్లు గుర్తించకపోవడం విడ్డూరంగా ఉంది అని ఎంపీటీసీ పోరిక విజయ్ రామ్ నాయక్ అన్నారు.కమిటీ మెంబర్లు ఇచ్చిన లిస్టుని ఫైనల్ కాకుండా అధికార యంత్రాంగం కూడా పరిశీలించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. ములుగుకి కూతవేటు దూరంలో ఉన్న ప్రస్తుత మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ సొంత గ్రామం మరియు మంత్రివర్యులు సీతక్క చదువుకున్న గ్రామం తన సొంత గ్రామానికి ఆనుకోని ఉన్న గ్రామానికి 14 ఇండ్లను మంజూరు చేయడం, ఆశ్చర్యంగా ఉందని, గత 15 సంవత్సరాలుగా మదనపల్లి గ్రామానికి కనీసం ఒక్క ఇల్లును కూడా మంజూరు చేయకపోవడన్ని గుర్తించి, దయచేసి మంత్రి వర్యులు సీతక్క మరియు ఎంపీ బలరాం నాయక్ స్పందించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి, కనీసం గ్రామానికి 80 ఇండ్లను మంజూరు చేయాలని ఎంపీటీసీ పోరిక విజయ్ రామ్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో పొలబోయిన చంటి, భూక్య రాహుల్, చిలపాక ఆనంద్, బలుగూరి కళ్యాణ్, అజ్మీర వినోద్, బంక ప్రభాకర్, బలుగూరి విజయ్, పవన్, భూక్య రవి, పోరిక నాగరాజ్, మూడు రాజు, ప్రశాంత్ చిరంజీవి, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

## యోగా ప్రాణాయామంతో ఏకాగ్రత సాధించవచ్చు

చిట్యాల, జూన్ 10, ప్రభాతవార్త



యోగ ప్రాణాయామం చేయడం వల్ల జ్ఞాపకశక్తి ఏకాగ్రత మెరుగవుతుందని మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ హైస్కూల్లో 11వ అంతర్జాతీయ యోగా మాసరోత్స వాల సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుష్ డిపార్ట్మెంట్ చిట్యాల హోమియో డిస్పెన్సరీ ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు యోగ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండె ఆరోగ్యానికి హాని కలిగించే కొలెస్ట్రాల్ హైబీపీ, అధిక బరువు కంట్రోల్ చేయడంలో యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. యోగా ఇన్స్పెక్టర్ కెబి ప్రసాద్ అనంతరం హరిత యోగ కార్యక్రమంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, యోగా ఇన్స్పెక్టర్ కెబి ప్రసాద్, హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యబా కౌసర్ , హోమియో డిస్పెన్సరీ ఫార్మసిస్ట్ సరిత, మహిళా యోగ ఇన్స్పెక్టర్ కన్నబోయిన వైష్ణవి, ఆశా వర్కర్లు సైదమ్మ, జయమ్మ, శైలజ,గీత, రజిత, కవిత, అంగన్వాడి టీచర్ అపర్ణ తదితరులు ఉన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజానికి కృషి చేయాలి

చిట్యాల రూరల్, జూన్ 10, ప్రభాతవార్త :



కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం వైద్య సిబ్బందితో పాటు అందరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం సభ్యులు అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం రాష్ట్ర బృందం సందర్శించింది. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితోపాటు ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎన్‌డీటీ డ్రగ్ ద్వారా చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని సభ్యులు పేర్కొన్నారు. కుష్టు వ్యాధి సర్వే (ఎల్‌సీడీసీ) గురించి వివరించారు. పీహెచ్‌సీలోని రికార్డులు, రిపోర్ట్ లను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ, రాష్ట్ర బృందం వెంకటేశ్వర చారీ, సకలరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ, పీఎంవో భగవాన్ నాయక్, డీపీఎం హనీఫ్, సూపర్ వైజర్లు శ్యామల, లక్ష్మీ ్క, శ్రీనివాస్ చక్రవర్తి, స్టాఫ్ నర్స్ ప్రసన్న కుమారి, ఫార్మాసిస్ట్ హేమ, వరలక్షి ్క, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్, విక్రమాదిత్య, ఏఎన్ఎం స్వప్న ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

*జ్యూన్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మంగళవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న రోగుల సహాయకుల భవనం, బ్లడ్ బ్యాంక్ ప్రధాన గేట్ పక్కన ఉన్న ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ప్రసూతి ఆసుపత్రిలో ఓపి సేవలను, స్కానింగ్ రూమ్, ప్రసవానంతర వార్డు లను పరిశీలించారు. ప్రసవానంతర వార్డు లోని బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని సెమినార్ హాల్ లో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న పేషంట్ బెడ్ల సంఖ్య, రోజుకు ఓపీ సేవలకు వస్తున్న వారి సంఖ్య, ఇప్పుడున్న వసతులు, వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రి నిర్వహణకు వస్తున్న బడ్జెట్, తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతల సంఖ్య ఎక్కువగా ఉంటున్నందున ఆస్పత్రి నిర్వహణ బాగుండాలని అన్నారు. ఆసుపత్రిలో తాగునీరు , పారిశుధ్య నిర్వహణ బాగుండాలన్నారు. ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందించే విధంగా ఒక పాథాలజిస్ట్ అందుబాటులో ఉండే విధంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. నియోనాటల్ విభాగం ఉన్నందున అందుకు సరిపోను మందులు, వైద్య ఉపకరణాలు ఉండాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు తమకు అందించినట్లయితే ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఔషధాలు పంపిణీకి సంబంధించి సెంట్రల్ డ్రగ్ స్టోర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వ్యాసెక్టమి శిబిరాలను నిర్వహించాలని , అలాగే డాక్టర్లకు డబుల్ పంక్చర్ లాప్రోస్కోపీ సంబంధించిన శిక్షణ అందించాలని వైద్య అధికారులకు సూచించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి, వసతులు కల్పనకు తగిన ప్రతిపాదనలు వైద్యాధికారులు అందజేయాలని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రి బెడ్ల సంఖ్య, భర్తీ చేయాల్సిన వైద్యులు, సిబ్బంది సంఖ్య, ఇతర వసతులను కల్పించేందుకు సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం కేటాయించే నిధులను అవసరమైన ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కు వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ప్రసూతి, వైద్య సేవలు నిమిత్తం ఎక్కువ మంది వచ్చే విధంగా కృషి చేయాలని ఆస్పత్రి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు అయ్యేవిధంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ప్రసూతి సేవలు పొందేవిధంగా వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి బడ్జెట్, అభివృద్ధి, మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, వసతులు, బడ్జెట్, వైద్యులు సిబ్బంది, తదితర అంశాలను సమీక్షా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఆసుపత్రి కి కావాల్సిన మౌలిక వసతుల గురించి ప్రతిపాదనలు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. వారం పదిరోజుల్లోవైద్య ఆరోగ్య శాఖ మంత్రి రానున్నారని అన్నారు. ఆసుపత్రి కి సంబంధించిన వివరాలతో ఎమ్మెల్యే లతో కలిసి ముందుగా వైద్య ఆరోగ్య మంత్రి ని, ఆ తదుపరి సీఎం దృష్టి కి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం 2009లో జరిగిందని, ఇప్పుడు 16 ఏళ్ల తరువాత మళ్ళీ అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామనడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాల ఫలితాలను త్వరలోనే చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పింగిళి ప్రభుత్వ కళాశాల డిగ్రీ సెమిస్టర్ల ఫలితాల విడుదల

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 10 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) 202425 విద్యాసంవత్సరం డిగ్రీ రెండవ, నాలుగవ,ఆరవ సెమిస్టర్ మరియు బ్యాక్ లాగ్ డిగ్రీ ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి చంద్రమోళి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ వరంగల్ ఎగ్జామినేషన్ బ్రాంచ్ వారి రేటిఫికేషన్ అనంతరం ఈ రోజు కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ బిఏ, బీకామ్, బిఎస్సీ ఫీజికల్ సైన్స్, లైఫ్ సైన్స్, బిబిఏ మరియు బిసిఏ ల ఫలితాలను విడుదల చేశారు. ప్రొఫెసర్ చంద్రమోళి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో రాష్ట్రంలోనే తొందరగా డిగ్రీ ఫలితాలను విడుదల చేయడం ఆనందంగా ఉందని,అందుకోసం కృషిచేసిన ఎగ్జామ్ బ్రాంచ్ ని,అందుకు సహకరించిన ఫాకల్టీ మెంబెర్లను అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ జి సుహాసిని ఫలితాలను చదివి వినిపించారు. సెమిస్టర్ మరియు గ్రూపుల వారీగా ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. బిఏ రెండవ సెమిస్టర్ 44 శాతం, నాలుగవ సెమిస్టర్ 59 శాతం, ఆరవ సెమిస్టర్ 100 శాతం, బీకాం రెండవ సెమిస్టర్ 54 శాతం, నాలుగవ సెమిస్టర్ 60 శాతం, ఆరవ సెమిస్టర్ 91 శాతం, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ రెండవ సెమిస్టర్ 41 శాతం, నాలుగవ సెమిస్టర్ 71 శాతం, ఆరవ సెమిస్టర్ 94 శాతం, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ రెండవ సెమిస్టర్ 50 శాతం, నాలుగవ సెమిస్టర్ 62 శాతం, ఆరవ సెమిస్టర్ 98 శాతం, బి బి ఏ రెండవ సెమిస్టర్ 42 శాతం, నాలుగవ సెమిస్టర్ 64 శాతం, ఆరవ సెమిస్టర్ 100 శాతం, బి సి ఏ రెండవ సెమిస్టర్ 80 శాతం నాలుగవ సెమిస్టర్ 86 శాతం. మొత్తం కళాశాల ఫలితాలలో రెండవ సెమిస్టర్ లో 497కి 251 మంది 50.50 శాతం, నాలుగవ సెమిస్టర్ లో 441 కి 289 మంది 65.53 శాతం మరియు ఆరవ సెమిస్టర్ లో 419 కి 397 మంది 94.75 శాతం, కోర్సు పూర్తయిన వారిలో 387 మంది 92.36 శాతం ఉత్తీర్ణులు అయినట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ ఫలితాలను చూసుకోవడానికి కళాశాల వెబ్సైట్ ను గాని, కళాశాలలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ ని కానీ, సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ సుహాసిని, అడిషనల్ కంట్రోలర్లు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ పి. రాజిరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ, వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.







# ఈనెల 13న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ

## ఫెడరేషన్ ప్రతినిధి బృందం సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*జూన్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఈనెల 13న బాలసంద్రంలోని వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరగబోయే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) మహాసభను విజయవంతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్షులు టీవీ.రాజు కోరారు.టిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం సమక్షంలో మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు



నాయిని రాజేందర్ రెడ్డి మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షి ంచారు. జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని తెలిపారు. మహాసభకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. మహాసభకు ఫెడరేషన్ సభ్యులు కదిలి రాండిఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు పిలుపు ఈనెల 13న జరిగే ఫెడరేషన్ జిల్లా తృతీయ మహాసభకు ఫెడరేషన్ సభ్యులందరూ తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు పిలుపునిచ్చారు. హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఈ మహాసభ జరుగుతున్నట్లు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు రాష్ట్ర నాయకులు హాజర వుతు న్నట్లు తెలిపారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయను న్నామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగేలా ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెడరేషన్ నాయకులు అంతడుపుల శ్రీనివాస్, దామెర రాజేందర్, గిరెడ్డి అనిల్ రెడ్డి, దామెర వెంకటేష్, తోటకూర రామ్ దాస్, కొండ్రు దయాకర్, ఎం.శంకర్, ఎండీ భాష, ఈర్ల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలి

## బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

*పరకాల జూన్ 10 (ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను 20 శాతం పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో పెంచిన బస్ ఛార్జీలు, విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, మళ్లీ 20 శాతం ఛార్జీలు పెంచి అమలు చేస్తే బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు, ప్రధానంగా ఉన్నత విద్య కోసం బస్సులను నమ్ముకున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. వీరు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే చాలా రూట్లలో విద్యార్థుల కోసం బస్సులు నడపడం లేదనీ, బస్సుల సంఖ్య పెంచి, ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో ఛార్జీలు, బస్ పాసులు పెంచే ఆలోచన చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. తక్షణమే పాసుల ఛార్జీలు పెంపు ఆలోచనలు విరమించుకోవాలనీ, లేకుంటే బీజేపి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన హెచ్చరించారు.



# సన్న బియ్యం పంపిణీ.. నిరుపేదల సంబరాలు..

మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో

ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం.

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారులు.

జిల్లాలో ఎక్కువగా సన్నవడ్లను పండిస్తున్న అన్నదాత.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో రైతాంగం ఎక్కువగా సన్న వడ్లను సాగు చేస్తున్న తరుణంలో జిల్లాలో పండించిన వరి ధాన్యాన్ని ఇక్కడి ప్రాంత ప్రజలకు బియ్యం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నది.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతి నిరుపేద కుటుంబాలలో ప్రస్తుత తరుణంలో సంబరాలు నెలకొన్నాయి.1982 సంవత్సరంలో అప్పటి పాలకులు ఒక్క రూపాయికి కిలో దొడ్డు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా ఆ సమయంలో సంబరాల్లో మునిగిన ప్రజలు అదే తరహాలో నేడు సంతోషాలు వ్యక్తం చేస్తున్నారు. దొడ్డు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా కాదు నిరుపేదలు మాత్రమే ఆహారంగా తీసుకున్నారే తప్ప 80 శాతం ప్రజలు వాటిని ఇతరులకు అమ్మకం చేయడంతో దొడ్డు బియ్యం పథకం పక్కదారి పట్టింది. దీంతో రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకుని ప్రతి నిరుపేద వ్యక్తి కి కడుపు నిండా ఆహారం తీసుకోవాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడమే కాకుండా సన్న వడ్లను రైతులు పండించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించి సన్న వడ్లను పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వడంతో రైతులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకు సరిపడా బియ్యం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించనున్నారు. మూడు నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. ములుగు జిల్లాలో అధిక మొత్తంలో రైతులు వారి ధాన్యాన్ని సాగు చేస్తుండగా ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో ప్రతి రైతు సన్న వడ్లను పండించడానికే మొగ్గు చూపుతున్నారు. జిల్లాలో పండిస్తున్న సన్న వడ్లను ఇక్కడి జిల్లా ప్రజలకు బియ్యం రూపంలో ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలోని 10 మండలాల్లో 94,628 తెల్ల రేషన్ కార్డులు కలిగిన నిరుపేదలు ఉండగా ప్రతి నెల వారికి 17 వేల 19 టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రస్తుతం మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్నడంతో 5 వేల 150 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం రేషన్ షాపులకు సరఫరా చేసింది. దీంతో ఒకవైపు రైతులు మరోవైపు నిరుపేదల కళ్ళల్లో ఆనంద భాష్పాలు వెల్లు విరుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రుణపడి ఉంటామని పేదలు అంటున్నారు.కడుపునిండా తిండి...కంటి నిండా నిద్ర...లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారాన్ని అందజేస్తుండడంతో ప్రతిరోజు కడుపునిండా తిండి తినడమే కాకుండా కంటి నిండా నిద్రపోతున్నామని జిల్లాలోని ఏజెన్సీ గ్రామానికి చెందిన మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన తిండి తినలేక పోయామని, నేడు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నడంతో కష్టపడి పని చేస్తూ.. ఇష్టంతో సన్న బియ్యంతో భోజనం చేస్తున్నామని అన్నారు. పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని వారు హర్షం వ్యక్తం చేశారు.




## జూలై 07న ఎమ్మార్పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలి

...ములుగు జిల్లా ఇంచార్జి వావిలాల స్వామి మాదిగ



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త:** పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వెంకటాపురం మండల కేంద్రం లో మండల అధ్యక్షులు తోకల శివ మాదిగ అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెంకటాపురం మండల ఇంచార్జి వావిలాల స్వామి మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ ఉద్యమ చరిత్రను వివరించారు.ఎమ్మార్పి ఎస్ ఉద్యమం ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం జిల్లా ఇంచార్జి చేతాల్లా రమేష్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ మాట్లాడుతూ జూలై 07న ఎమ్మార్పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుకోవాలని పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ అన్ని వర్గాల ప్రజల తో ఘనంగా నిర్వహించాలని పిలుపు అన్నారు. ఈకార్యక్రమంలో ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం మాదిగ, వెంకటాపురం మండల అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ. గుద్దేటి చంటి మాదిగ, గుగ్గిళ్ల కళ్యాణ్ మాదిగ, కోకిల నాగార్జునమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ పై రైతులందరికి విత్తనాలు సరఫరా చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త:** రాయితీ పై రైతు లందరికి విత్తనాలు సరఫరా చేయాలనీ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ అన్నారు.మండల కేంద్రంలో రైతు సంఘం మండల జనరల్ బాడీ సమావేశం తోట నాగేశ్వరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అదితిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ హాజరై మాట్లాడుతూ రైతులందరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ పై విత్తనాలు పత్తి, వరి, మిర్చి, అపరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్ట పోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రైతులందరికి సకాలంలో రైతు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న ఎరువులు, పురుగు మందుల షాప్లలో నకిలీ విత్తనాలు అమ్మకుండా వ్యవసాయ, రెవిన్యూ అధికారులు తనిఖీలు చేసి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మండలంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అధ్యక్షులులుగా తోట నాగేశ్వరావు, కార్యదర్శి కంటెం సత్యం, ఉపాధ్యక్షులు అంతటి కుమార్, సహాయకార్యదర్శి భోగట విజయ్ కుమార్, కోశాధికారి జొన్నల నాగేశ్వరావు, గా నియమితులు అయ్యారని ప్రకటనలో తెలిపారు. మండల కమిటీ సభ్యులు గొంది రమణయ్య, రాములు, ఆనంద్, ముత్తేష్, రంగయ్య, సున్నం నరసింహారావు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ఏటూరునాగారం మండలం,శంకరాజుపల్లి గ్రామంలో మంగళవారం రోజున ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి డి. సంజీవరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ఉద్యాన పంటల సాగు అంతర పంటలు,మిశ్రమ పంటల సాగు ఆవశ్యకత ఆయిల్ పామ్ తోటలకు రాయితీ వివరాలు పోడుపట్టాలు కలిగిన ఎస్టీ రైతులకు ఇందిర సౌర గిరి జలవికాసం పథకం దాని రాయితీ గురించి తెలిపారు.ఆయిల్ పామ్ ఎకరానికి రాయితీ మొక్కలపై రూపాయలు 11,500/అంతర్ పంటలకు యాజమాన్యంపై 16,800/ రూపాయలు నాలుగు సంవత్సరాలకు, బిందు సేద్య పరికరాలపై రూపాయలు 22,518/ మొత్తంగా ఎకరానికి 50,918/ రూపాయలు రాయితీ ఈ ప్రభుత్వం అందిస్తుంది.డ్రిప్ పై రాయితీ ఎస్సీ, ఎస్టీ రైతులకు 100!! చిన్న సన్నకారు రైతులకు 90!! ఇతర రైతులకు 80!! ఉంటుంది.సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకంలో మామిడి అరటి బొప్పాయి, జామ, డ్రాగన్ ఫ్రూట్ పంటలకు 50 శాతం రాయితీ పందిళ్ళపై తీగజాతి కూరగాయలను సాగు సాగు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి.సంజీవరావు, ఏటూరునాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి దుగ్గి అఖిల్, ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి రోహిత్, రైతులు విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, జాడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సూపరిపాలనకు ll సంవత్సరాలు

**ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :** ములుగు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల పరిపాలన విజయాలపై పార్టీ జెండావిష్కరణ .మరియు కార్యశాల. నూతన మండల కమిటీ పరిచయ కార్యక్రమం మరియు బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి సంబంధించిన బీజేపీ మండల కార్యశాల బీజేపీ మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కొత్త మండల కమిటీ సభ్యులకు పరిచయం, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా ..బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మరియు ఉపాధ్యక్షులు, ములుగు మండల ఇంచార్జి ఏనుగుల రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ!"ఆపరేషన్ సిందూర్" విజయంతో దేశ దౌత్య సామర్థ్యం మరోసారి నిరూపితమైందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వం దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా పెంచిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక వ్యవస్థ లో నాలుగవ స్థానంలో నిలబెట్టేలా చేశారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీల అన్ని మోసం అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అని పేరు చెప్పి ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం దౌర్భాగ్యం అని అలాగే నిరుపేదలైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి చేరుకొని ప్రజలకు 11 సంవత్సరాల మోడి సారథ్యంలో కేంద్ర ప్రభుత్వ విజయాలు మరియు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు.అలాగే రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ నెలలో ఇచ్చినటువంటి కార్యక్రమాలు పర్యావరణ దినోత్సవం, యోగా డే, శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్,ఎమర్జెన్సీ డే విధించి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా చేర్పించటం మొదలగు కార్యక్రమాలు కార్యకర్తలు విజయవంతంగా అన్ని గ్రామాలలో అమలు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర యస్.టి. మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకాల కృష్ణాకర్ రావు, జిల్లా నాయకులు దొంతిరెడ్డి రవి రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, గాదాం కుమార్, ఎలుకతుర్తి శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు లింగంపల్లి రవీందర్రావు,గాదం మాధవి హేమాద్రి , కార్యదర్శులు వెలుపుగొండ రఘువీర్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, బద్దుల లక్ష్మి,యాటసాగర్, కోశాధికారి వైనాల సంపత్, నాయకులు అట్ల రాజు, సముద్రాల అశోక్, భూక్య కిరణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు అన్నీ సక్రమమే...
# బీ ఆర్ ఎస్ అసత్య ప్రచారం



మంగపేట జూన్10, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కావాలని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అసత్య ప్రచారాన్ని సహించేది లేదంటు ఆయన హెచ్చరించారు. అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని ఇందిరమ్మ ఇండ్ల జాబితాను మరొకమారు చూసి మాట్లాడాలని బి.ఆర్.ఎస్. నాయకులకు సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని తెలిపారు.బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు కావాలని సీతక్కని బద్నాం చేయడానికి యత్నం చేస్తున్నారని అధికారులతో విచారణ చేపట్టి అర్హులను ఎంపిక చేయడం జరిగిందని ఇకనైనా బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు తమ అసత్య ఆరోపణలు మానుకోవాలని లేకపోతే చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామన్నా రు ఒకవేళ బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు చెప్పినట్టు ఐదు నుండి పది ఎకరాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయితే నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు.గ్రామ స్థాయి బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు.అంతేకాని నోటికి ఏది వస్తే అది మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, విచ్చేసి కావాలని ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీని, సీతక్కని బద్నాం చేయాలని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు చూస్తున్నారని, ఇకపైన అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ సందర్భంగా చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో బి.ఆర్.ఎస్.పార్టీ చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కావాలని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై బురద జల్లడం సరైన పద్ధతి కాదని, అలాగే నిజంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఏదైనా తప్పు జరిగితే నిరూపించి నిలదీయండి అని, అంతే కానీ సీతక్క మీద, కాంగ్రెస్ పార్టీ మీద కావాలని అక్కసుతో నే ఆరోపణలు ఆత్మవిమర్శ చేసుకోవాలి అని, అంతేకాని ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వ ప్రజా పాలనను, మనిరుపేదలకు అందేలా చర్యలు తీసుకులాగే ఇసుక దందా గత పదేండ్ల పాలనలో రోడ్లు ఖాళీ లేనంతగా బి.ఆర్.ఎస్.పార్టీ హయాంలో జరిగిందని, అక్రమ ఇసుక రవాణా గురించి బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు సిగ్గు చేటు అని అన్నారు. అదేవిధంగా సీతక్క ములుగు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి కళ్ళకు కట్టినట్టు చూపిస్తుందని మన స్థానిక మండలానికి పిఆర్ డిపార్ట్మెంట్ నుండి సుమారుగా 50 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్చుకోలేని బిఆర్ఎస్ నాయకులు ఒక గ్రామస్థాయి సోషల్ మీడియా నాయకులతో తప్పుడు కూతలు కూపిస్తూ సీతక్క పై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో మన ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలానికి అతను ఏ పార్టీ నాయకుడైనప్పటికీ అభివృద్ధి పథం వైపు నడిపించినందుకు ఇచ్చిన మాట ప్రకారం జెడి మండలంగా ప్రకటించడం జరిగింది ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోండి. ఇకనైనా తప్పుడు కూతలు కూస్తూ కూర్చుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

## బడిబాట పై సారథి కళాకారుల ఆటపాట

### ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకతపై అవగాహన



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని లక్ష్మీ దేవిపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట మరియు సంక్షేమ పథకాల పై తెలంగాణ సంస్కృతిక సారథి కోఆర్డినేటర్ రాగుల శంకర్ బృందంచే ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ఏర్పాట్లను చేసింది. విద్యావంతులైన ఉపాధ్యాయులతో నాణ్యతతో కూడిన విద్యతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన తరగతి గదులు, అందరికీ పోషకాహారం తో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన క్రమంలో గ్రామంలో ఉన్న పిల్లలు ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించాలని ఆటపాటలతో అర్థమయ్యే విధంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, అంగన్వాడీ టీచర్లు, మహిళలు మరియు గ్రామ ప్రజలతోపాటు బృంద నాయకులు శంకర్, రవి, బుచ్చన్న, సాగర్, రహీముద్దీన్, రాజేందర్, సురేష్, విజయ్ కుమార్, కిషన్, తిరుపతి, కుమార్, భాస్కర్, దీపక్, నరేష్, రాము, శోభ తదితరులు పాల్గొన్నారు.

# సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు

### ములుగు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు సిరికొండ బలరాం.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని,పసర పి ఎస్ ఆర్ గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు మార్క సతీష్ అధ్యక్షతన ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని 11 సంవత్సరాలుగా దేశాన్ని ముందుకు తీసుకెలుతూ, ప్రపంచంలోనే ముందు వరుసలో ఉంచాలనే, ప్రయత్నం లో భాగంగా నేడు 4వ అతిపెద్ద ఆర్థిక దేశంగా అవతరించినది అని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయిందని,ఈ 11 సంవత్సరాలు పేదల సంక్షేమానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నాలుకోట్ల మంది పేదలకు పక్కా ఇంటి కలలు నేలవేరాయని, జన్ ధన్ యోజన ద్వారా 50 కోట్ల మందికి పైగా పేదలకు బ్యాంకు ఖాతాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత 11 సంవత్సరాల లో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికంపై పోరాడి దాని నుండి బయటపడ్డారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ కేవలం ఒక సైనిక ఆపరేషన్ కాదని బలమైన శక్తిగా ఎదుగుతున్న భారతవనికి, అసలైన ప్రతీక అని ఆయన అన్నారు. ప్రపంచ వేదికపై మన శక్తి సామర్థ్యాలు, సంకల్పం, పెరుగుతున్న బలాన్ని ఈ ఆపరేషన్ ఈ కళ్లకు కట్టిందని హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై ప్రపంచం సాగిస్తున్న పోరాటంలో ఆపరేషన్ సుందూర్ యొక్క టర్నింగ్ పాయింట్ అని అభివర్ణించారు.పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవటం మన అందరికీ



గర్వ కారణం.పాకిస్తాన్ గడ్డ పై ఉన్న 11 ఉగ్రవాద శిబిరాలను, ఆది పాక్ మిలటరీ స్థావరాలకు, సామాన్య ప్రజానీకానికి హాని తలపెట్టకుండా, అత్యంత ఖచ్చితమైన ధ్వంసం చేయటం, ఉగ్రవాదాడికి పాల్పడిన వారికి ఊహించని రీతిలో కేవలం భారత ప్రధాని నరేంద్ర మోడీ వలన సాధ్యమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్, జిల్లా ఉపాధ్యక్షుడుఏనుగు రవీందర్ రెడ్డి, బజార్ శ్యాంప్రసాద్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు నామవరపు విజయలక్ష్మి , మండల ప్రధాన కార్యదర్శులు పసుల బాబురావు, భైరి అశోక్, నాయకులు మేరుగు సత్యనారాయణ,దుగ్గినేని భాను, సాంస్కృతిక నాయకులు సంసుత్ రాజన్న నాయక్, కర్ర సాంబశివరెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరావు, బి. మురళి,రవిశంకర్, పాండు, మంజా నాయక్, కౌవటం కిరణ్, పాక సమ్మయ్య,శక్తి కేంద్రాల ఇంచార్జీ లు బూతు అధ్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

### అడ్మిషన్లు ప్రారంభం.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మంగళవారం పస్రా గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట, అంగన్వాడి టీచర్లు గ్రామైక్య సంఘంలో ఉన్న మహిళలు తల్లులుతో కలిసి ప్రారంభించారు. ప్రతి అంగన్వాడి సెంటర్లో మూడు సంవత్సరంల నుండి,ఆరు సంవత్సరముల పిల్లలు అంగన్వాడి కేంద్రంలో ఉండాలి. వారికి ఆటపాటలతో, విద్య సృజనాత్మకత, కమ్మని కథలు, మేధాశక్తిని పెంచే విద్య పిల్లలను తల్లులుగా, ఆయన పాలన చూసే టీచర్లు మరియు ఆయమ్మ పిల్లల ప్రగతిని తెలియజేసే పేరెంట్స్ అండ్ టీచర్ మీటింగ్ ఇన్ని సదుపాయాలతో, నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలు కావున మూడు సంవత్సరముల నుండి,ఆరు సంవత్సరముల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయగలరు.ఈ కార్య క్రమంలో పాల్గొన్నవారు అంగన్వాడీ టీచర్లు టి. పద్మారాణి, ఎస్ భాగ్యమ్మ, కే.పద్మావతి. పి సరిత. ఆయా ఏ కల్పన. వివో అధ్యక్షురాలు వై.పూలమ్మ.సి ఏ ఎస్ సమ్మక్క.వివో సభ్యులు గ్రామస్తులు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి గ్రామపంచాయతీని సందర్శించిన డిపిఓ

### పంచాయతీ కార్యదర్శుల అభినందించిన జిల్లా అధికారి

**ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :** మల్లంపల్లి మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీ, స్మశాన వాటికను మరియు సెగ్రికేషన్ షెడ్డును మరియు బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని ములుగు జిల్లా పంచాయతీ అధికారి సందర్శించారు. స్మశాన వాటికలో ఉన్న 300 మొక్కలకు సాసరింగ్ పాదులు తీయుట మరియు పిచ్చి మొక్కలు లేకుండా ఎకరం స్థలంలో క్లీనింగ్ చేయించడం జరిగింది. గ్రామస్తులు చనిపోయిన వారిని దహన సంస్కరణలు చేయు స్థలం శుభ్రంగా ఉంచుటకు ప్రదేశంలో ఆహ్లాదకరంగా ఉండుటకు మరియు వారి బంధువులకు ఇబ్బంది కలుగకుండా ఉండటకు పిచ్చి మొక్కలను క్లీనింగ్ చేసినందుకు పోలురాజు ని అభినందించారు. మరియు ప్రతిరోజు గ్రామంలో ఉన్నటువంటి తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి షెడ్ లో సేంద్రియ ఎరువు తయారీ ఎలాగ ఉందో పరిశీలించడం జరిగింది. మరియు పక్కనే ఉన్న బృహత్ పల్లె ప్రతి వనంలో ఉన్నటువంటి మొక్కలు ఏ విధంగా ఉన్నాయో సందర్శించి తగు సూచనలు సలహాలను గ్రామ కార్యదర్శికి పోలురాజు కి ఇవ్వడం జరిగింది. మరియు డిపిఓ వెంట ఎంపీడీవో కూడా సందర్శించడం జరిగింది.



## భూభారతి చట్టం ద్వారా సమస్యల పరిష్కారం.

### తాహసిల్దార్ సృజన్ కుమార్.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం జరుగు తుందని తాహసిల్దార్ అన్నారు.పసర నాగారం, కన్నాయిగూడెం, భూభారతి చట్టం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ, బుధవారం, కన్నాయిగూడెం, గురువారం, శుక్రవారం, పసర రాంపూర్ రైతుల సమస్యలు ఉంటే భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. కీసరి రాజు, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, పసర నాగారం రైతులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో హుసేన్‌నాయక్

*గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల, బేతంచర్ల ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జాతీయ ఎస్టీ




కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ పాల్గొన్నారు. బడిబాట ర్యాలీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను, డ్రాపౌట్స్‌ను ఈ బడిబాట కార్యక్రమం ద్వారా సర్కారు బడుల్లో చేర్పించాలని కోరారు. బేతంచర్ల గిరిజన ప్రాథమిక పాఠశాల భవనం చుట్టు కాంపౌండ్‌వాల్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. హుసేన్‌నాయక్ వెంట బిజెపి నాయకులు పలువురు పాల్గొనగా పాఠశాలల హెచ్‌ఎంలు ముయ్యబోయిన వెంకన్న, ప్రభాకర్, అంగన్వాడీ టీచర్ తిరుపతమ్మ, ఉపాధ్యాయులు రేగ సాంబయ్య, జగ్గయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలి

*గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త*

వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేసారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం గూడూరు తహసిల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో



కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీల అమలులో భాగంగా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం అమలు చేస్తామని, దీని కింద వ్యవసాయకూలీలకు రూ.12వేలు అందజేస్తామని తెలిపిన ప్రకారం వెంటనే దానిని అమలు చేయాలని డిమాండ్ చేసారు. వ్యవసాయ కూలీలను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించాలని, ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ.10 లక్షల కోట్లు కేటాయించి రోజుకు రూ.600ల చొప్పున ఉపాధి కూలీలకు చెల్లించాలని డిమాండ్ చేసారు. వ్యవసాయకూలీలకు సమగ్ర వేతన చట్టం అమలుకు విధివిధానాలు రూపొందించాలని, చేతివృత్తులవారికి ఇచ్చినట్లుగా వ్యవసాయకూలీలకు కూడా పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆవుల కట్టయ్య, పెరుమాండ్ల జానకిరాములు, ముయ్యబోయిన భద్రక్క, కొమురయ్య, వెంకన్న, రాంచందర్, సుందర్ పాల్గొన్నారు.

## జూన్ 12 నుండి ఇగ్నో టర్మ్ ఎండ్ పరీక్షలు

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 10 :*

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) దేశ వ్యాప్తంగా జూన్, 2025 టర్మ్ ఎండ్ పరీక్షలను 12 వ జూన్, 2025 నుండి 19 జూలై, 2025 వ తేదీ వరకు నిర్వహిస్తున్నదని వరంగల్ లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి.హెచ్. రావు మరియు ఇగ్నో అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ యస్. వి. రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మరియు పీజి విద్యార్థులతో పాటుగా పీజి డిప్లొమా,డిప్లొమా మరియు సర్టిఫికెట్ ప్రోగ్రాములకు సంబంధించిన విద్యార్థులకు ఈ పరీక్షలు లాల్ బహదూర్ కళాశాల వరంగల్ లోని పరీక్ష కేంద్రంలో నిర్వహించ బడుతాయని ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కే.రమేష్ మరియు అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ బోళ్ల రాజు సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను ఇగ్నో వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని వారు సూచించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణీత సమయం కన్నా ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రంలోకి ఏవిధమైన మొబైల్ ఫోన్స్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసురావద్దని, అలాగే విద్యార్థులు విధిగా కోవిడ్19 నిబంధనలను పాటించాలని వారు పేర్కొన్నారు. ఇంకా ఇతర వివరాలకు అభ్యర్థులు 98493 81085 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## పింగిళి మహిళా కళాశాలలో బి బి ఏ రిటైల్ ఆపరేషన్

### విద్యార్థుల ఓ జే టీ ట్రైనింగ్ నియామకాలు

*ప్రభాత వార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 10*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో కామర్స్ అండ్ వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం, ఎంట్రప్రిన్యూర్ డెవలప్మెంట్ సెల్ మరియు రిటైల్ అసోసియేషన్ !! స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (రాసి) వారి సంయుక్త ఆధ్వర్యంలో 10 06 2025 మంగళవారం రోజు న ప్రముఖ కార్పోరేట్ సంస్థలు రిలయన్స్, మెడిప్లస్, దర్పన్, మంగళ గౌరీ సంస్థలలో 20252026 విద్యా సంవత్సరానికి గాను ఆన్ ది జాబ్ ట్రైనింగ్ నియామకాల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమోళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రముఖ బహుళ జాతి సంస్థలైన రిలయన్స్ సంస్థలో 9 మంది , మెడిప్లస్ సంస్థలో 9 మంది, దర్పన్ మరియు మంగళ గౌరీ సంస్థలలో 11 మంది చొప్పున విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాదులో నిర్వహించబోయే సంవత్సరకాల శిక్షణ కార్యక్రమానికి బి బి ఏ విద్యార్థినిలు నియమితులు కావటం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెలెక్ట్ అయిన విద్యార్థినులను అభినందిస్తూ, వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థినులు విజయవంతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథి రాసి మేనేజర్ శ్రీమతి చందా వడ్డే మాట్లాడుతూ శిక్షణ అనంతరం నియమితులైన విద్యార్థినిలు కళాశాలకు మరియు తమ తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా విధులను నిర్వర్తించాలని తెలిపారు. రిలయన్స్ సంస్థ మేనేజర్ చల్లారావు, మెడ్ ప్లస్ సంస్థ మేనేజర్ శైలేష్, మంగళ గౌరీ సంస్థ మేనేజర్ మురళి మరియు దర్పన్ సంస్థ మేనేజర్ రేష్మ మాట్లాడుతూ పింగిళి కళాశాల విద్యార్థినిలు మరే ఇతర కార్పొరేట్ సంస్థలకు తీసిపోని విధంగా అత్యున్నత స్థాయిలో తమ యొక్క ప్రతిభను కనబరిచి నియమితులు కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డా.సారంగపాణి మాట్లాడుతూ బి బి ఏ కోర్సులో భాగంగా ప్రతి విద్యార్థికి శిక్షణ మరియు నియామక ప్రక్రియ ప్రతి సంవత్సరం కొనసాగుతుందని దీనికి అనుగుణంగా విద్యార్థినిలు తమ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బి బి ఏ కోర్స్ ఇంచార్జ్ డాక్టర్ సుమలత, ఎంట్ర ప్రిన్యూర్ డెవలప్మెంట్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ రాజు, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొ న్నారు.




## బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

*కొత్తగూడ జూన్ 10 ప్రభాతవార్త*

భాగంగా ఐదవ రోజు మంగళవారం జడ్పీహెచ్‌ఎస్. పోగులపల్లి ఉపాధ్యాయ బృందంనెల్లుట్ల భాస్కర్ ఆధ్వర్యంలో సాదిరెడ్డిపల్లి మరియు కోనాపూర్ గ్రామాలను సందర్శించి ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి



ఇంటిని సందర్శించి బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేరే విధంగా గ్రామ పెద్దలతో కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రవేశాలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వాడుకొని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకోవడం ద్వారా నాణ్యమైన విద్యను పొందడం జరుగుతుందని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నెలుట్ల.భాస్కర్రు, మన్ డి. సుధాకర్, ఏం .రాజ్ కుమార్, ఎండి పాషా మీయ,వి. నరసయ్య, ఏ వసంత, జే .జిమ్మేలాల్, ఏం. సూరయ్య, సిహెచ్ . బేబీ బి.శ్రీలత, వి. మాధవి మరియు శ్రీ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఇచ్చిన ప్రతి అప్లికేషన్ ను పరిశీలించాలి :

*కొత్తగూడ జూన్ 10 ప్రభాతవార్త*

ఆర్డీవో కృష్ణవేణి రైతురిచ్చిన ప్రతి అప్లికేషన్ ను పరిశీలించాలని మహబూబాద్ జిల్లా ఆర్డీవో కృష్ణవేణి అధికారులకు సూచించారు.




మంగళవారం మండలంలోని ఓటాయి గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సును సందర్శించారు. రైతులు తీసుకొచ్చిన జిరాక్స్ కాపీలను పరిశీలించి వారికి తగు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజు , ఆర్ ఐ పురుషోత్తం , పంచాయతీ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

*గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త*

మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన బూడిగొండ ఉప్పస్వామికి సిఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును మంగళవారం మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ చొరవతో ధరఖాస్తుదారుడు ఉప్పస్వామికి రూ.40వేలు సిఎంఆర్‌ఎఫ్ నుండి మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త*

వర్షాకాలం ప్రారంభమవుతున్నందున గ్రామాలలో, విద్యా సంస్థలలో పారిశుద్ధ్య చర్యల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై పంచాయతి కార్యదర్శులు, వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు గ్రామాలలో చేపట్టిన పారిశుద్ధ్య పనుల నివేదికలు సమర్పించాలని కోరారు. ప్రధానంగా పాఠశాలలు, హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించే దిశగా చూడాలని, సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఇంకా పలు అంశాలపై మండలస్థాయి అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, వైద్యాధికారి రాంబాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది, హాస్టల్ వార్డెన్లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



# రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి

పంట కాలం పూర్తయ్యేవరకు బిల్లులు భద్రంగా ఉంచుకోవాలి.

నడికూడ వ్యవసాయ విస్తరణ అధికారి జైసింగ్

**నడికూడా, జూన్ 10,ప్రభాతవార్త:** ఎరువులు,పురుగుమందులు, విత్తనాల షాపులలో డీలర్ల కొనుగోలు చేసిన ప్రతి వస్తువు కు రైతుకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని వ్యవసాయ విస్తరణ అధికారి జైసింగ్ తెలిపారు. ఆ బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. మంగళవారం ఆయన మండలంలో ఎరువులు, పురుగు మందుల, విత్తనాల షాపులను తనిఖీలు నిర్వహించారు.డీలర్లు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని రైతులకు బిల్లులు ఇవ్వని యెడల శాఖ పరమైన చర్యలు తీసుకొనబడుతుందని తెలిపారు.అదేవిధంగా రైతులు కూడా పత్తి,మిర్చి,వరి,మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్ ధర రూపాయలు 901/ గా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని,అదికృత లైసెన్స్ కలిగిన డీలర్ డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.బిల్లులో కంపెనీ పేరు,విత్తన రకం,బ్యాచ్ నెంబర్, ధర, డీలర్ సంతకము ఉండేటట్లు చూసుకోవాలి.



విత్తనాల ప్యాకెట్ పై తయారీ తేదీ, గడువు తేదీ మరియు బినితిది నంబర్ ఉందో లేదో చెక్ చేసుకోవాలి. బీగికాటన్ (తీబి111) పత్తిని ప్రభుత్వ అనుమతి లేదు కాబట్టి ఇది నిషేధితమైనది.విత్తనాలను లూస్ గా కొనకూడదు సీల్ ప్యాకెట్లలో మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.ముఖ్యంగా రైతులు 70 నుంచి 80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనాలను విత్తుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రామకృష్ణ ,ప్రదీప్ పాల్గొనడం జరిగింది.

# స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువుగా పూర్తి చేయండి

బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

నగర వ్యాప్తంగా పలు అభివృద్ధి పనుల పురోగతిని

క్షేత్ర స్థాయి పరిశీలన



**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** వరంగల్ నగరంలో స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువుగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నగర పరిధిలోని భద్రకాళి బండ్ తో పాటు బి ఆర్ నగర్, మడికొండ, కడిపికొండ, గోకుల్ నగర్ ప్రెసిడెన్సీ స్కూల్, రాజాజీ నగర్ కల్వర్టు తదితర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పైన 90!! పనులను పూర్తి చేయడం జరిగిందని, డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఫినిషింగ్ వర్క్, గ్రానైట్ వర్క్, లైటింగ్ తో పాటు ఎంట్రెన్స్ గేట్ పనులను వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బంధం చెరువు ప్రాంతంలోని రోడ్డు పనులు, సుబేదారి ప్రాంతంలోని డొమినోస్ వద్ద కొనసాగుతున్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు, బి ఆర్ నగర్ లో స్మార్ట్ సిటీ అంతర్గత రోడ్ పనులను కడిపికొండ, మడికొండ ప్రాంతాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ములుగు రోడ్డు ప్రాంతం లో రోడ్డు నిర్మిత పనులు గోకుల్ నగర్ లో తిరుమల బార్ నుండి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు రోడ్డు పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డిఈ లు రవి కిరణ్ రాజ్ కుమార్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి లక్ష్మారెడ్డి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన తయారీలో ప్రమాణాలను పాటించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని

**ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నటువంటి కుక్ కం హెల్పర్లు మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా తయారు చేయడం పై ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ఆధారంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రుచికరమైన భోజనం అందించాలని, భోజనం తయారు చేసేటప్పుడు ఉపయోగించే కిరాణా సరుకులు, కూరగాయలు పరిశుభ్రమైనవి మరియు ఎక్స్పైరీ డేట్ ఉన్నవి మాత్రమే వినియోగించాలని, పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన ఇన్చార్జి ఉపాధ్యాయులు విధిగా మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న తీరును ప్రతిరోజు పరిశీలించి ఒక



ఉపాధ్యాయుడు రుచి చూసిన అనంతరం విద్యార్థులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం నిర్వాహకులు గుళ్ళపెల్లి సాంబయ్య, డీసీఈవి కార్యదర్శి సూర్యనారాయణ, కోఆర్డినేటర్లు అర్షం రాజు, రమాదేవి, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, రిసోర్స్ పర్సన్లుగా ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, విద్యాసాగర్ వ్యవ హరించగా జిల్లాలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఆయా పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనడం జరిగింది.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

మడకం ప్రసాద్ జన్మ దిన సందర్భంగా రక్తదాన శిబిరం

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం),ప్రభాతవార్త:** వెంకటాపురం మండల కేంద్రం లోని ముర్రవానిగూడెం గ్రామం లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో మడకం ప్రసాద్ పుట్టిన రోజు సందర్భముగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయించారన్నారు. యువత ముందుకు వచ్చి రక్త దాన శిబిరం లో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.ఎంతో మంది ప్రాణాలు కాపాడుకునే దిశగా గ్రామం లో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేశామని మడకం ప్రసాద్ అన్నారు. గర్భిణీలకు, యాక్సిడెంట్ అయినా వారందరికి రక్తం దొరక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆవిదంగా జరగకుండా గ్రామం లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశామని మడకం ప్రసాద్ తెలిపారు. యువత ఆ దిశగా అందరికి ఆదర్శంగా వుండాలని అన్నారు.వైద్యుల నుండి ఆరోగ్య సలహాలు ప్రతి ఒక్కరు తెలుసుకొని పాటించాలని సూసించారు. ఈకార్యక్రమంలో మడకం ప్రసాద్, రాజ్, సీతారాం, చంటి, చతీష్, వంశీ శోభన్, రవి,, సురేష్, రాంప్రసాద్, వినోద్, బాను, లక్షి ్మ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.







## మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో అరుదైన గాల్‌బ్లాడర్ క్యాన్సర్ శస్త్రచికిత్స విజయవంతం

.. ..వరంగల్ కలెక్టరేట్ జూన్ 10 ప్రభాత వార్త ..

వరంగల్‌కు చెందిన 47 ఏళ్ల రమ గారు ఒకటిన్నర నెలలుగా పొట్ట నొప్పితో బాధపడుతూ పలు ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ తగినదిశలో చికిత్స అందలేదు. అనంతరం ఆమె మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లో సంప్రదించగా, సంపూర్ణ పరీక్షలు అనంతరం గాల్‌బ్లాడర్ క్యాన్సర్ (పిత్తాశయ క్యాన్సర్) గా నిర్ధారణ అయింది. తదనంతరం డా. సునీల్. ఎన్ గారు(కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్), అనస్థీషియా డా. వాసు గారు మరియు ఇతర ఓటి బృంద సభ్యుల సహకారంతో కార్సినోమా గాల్‌బ్లాడర్‌కు స్టేజింగ్ లాపరోస్కోపీ మరియు రాడికల్ కోలీసిస్టెక్టమీ అనే అత్యాధునిక శస్త్రచికివ్సి జయవంతంగా నిర్వహించ బడింది. శస్త్రచికిత్స అనంతరం ఆమె ఎటువంటి సమస్యలు లేకుండా త్వరగా కోలుకుంది.తదుపరి చికిత్స కోసం మెడికల్ ఆంకాలజీ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ తరహా శస్త్రచికిత్సలు వరంగల్ జిల్లాలో చాలా అరుదుగా నిర్వహించబడుతున్నాయి.ఈ సందర్భంగా డా. సునీల్ మాట్లాడుతూ, "ఇప్పుడు నుంచి పెద్ద స్థాయి గ్యాస్ట్రో ఇంటస్టినల్ (బి।) మరియు బి। ఆంకాలజీ శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదు. మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో అత్యాధునిక గ్యాస్ట్రో చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇది ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్ద దోహదం చేస్తుంది" అని తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలి,

*మంగపేట జూన్10, ప్రభాతవార్త,*



ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల లిస్టు లో వచ్చినవాళ్ల లో అనర్హులను తీసివేయాలని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కొమురం ధనలక్ష్మి అన్నారు. మంగపేట మండలంలో అర్హులలో కొందరికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి ఈ లిస్టులో అనర్హులను గుర్తించి తీసివేయాలని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు వృద్ధాప్య పింఛన్ వికలాంగుల పింఛన్ వితంతు పింఛన్లు వెంటనే పెంచి ఇవ్వాలని తులం బంగారం మహాలక్ష్మి పథకం రైతు భరోసా రుణమాఫీ నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నారు ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన ఫిర్యాదులను ఇంతవరకు వాటిని పరిష్కరించలేదు ఎప్పుడు పరిష్కరిస్తారో ప్రజలకు తెలియజేయాలని ఇప్పుడు స్థానిక సంస్థలు ఎన్నికలు దగ్గర పడటంతో ఇందిరమ్మ ఇల్లు అని హడావుడి చేస్తున్నారు ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను కొంతమందికే ఇచ్చి అర్హులైన లబ్ధిదారులను నిరాశపరిచారని ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ తీరు మరోసారి ప్రజలను మోసం చేసి స్థానిక ఎన్నికలలో గెలవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కొమురం ధనలక్ష్మి అన్నారు.

## కొమ్మినేని అరెస్టు దారుణం

*ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :*

సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావును ఏపీ ప్రభుత్వం అరెస్టును ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో మంగళవారం జర్నలిస్టులు నిరసన తెలిపారు.



# యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 21న మినీస్టేడియంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు, జిల్లా అధికారులు తప్పనిసరిగా జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా ఉత్సవాల సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను మంగళవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్



మల్లికార్జునరావుతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగ ప్రాణ యామం తోపాటు ధ్యానం చేయడం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యాన్ని పెంపొందించు కోవచ్చునని, తద్వారా నిత్యం ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈనెల 21వ తేదీన మినీస్టేడియంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు, జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, జిల్లా అధికారిని డాక్టర్ మమత, డిపిఎం కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటీలో బచ్చన్నపేటకు పెద్దపీట



*బచ్చన్నపేట, జూన్ 10 ప్రభాతవార్త :*

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనైటెడ్ ఆసోసియేషన్లో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి పెద్ద పీట వేశారు. సంఘం కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న మండలానికి చెందిన ముగ్గురికి కార్యవర్గంలో చోటు కల్పించారు. ఈ మేరకు ఇటీవల హైద్రాబాద్లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామానికి చెందిన కారోబార్ మురళిని రాష్ట్ర సలహాదారులుగా, అదే విధంగా నారాయణపూర్ కారోబార్ కాళ్ల ప్రభాకర్‌ను రాష్ట్ర కో-కన్వినర్‌గా, మన్‌సాన్‌పల్లి కారోబార్ కొమురెల్లి శ్రీనివాస్‌ను రాష్ట్ర ఆర్గనైజర్ నియమిస్తూ ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ నియామక పత్రాలు అందించారు. ఈసందర్భంగా వారు మంగళవారం బచ్చన్నపేటలో మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తమపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు ముందుగా కమిటీ అధ్యక్షులు, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే స్ఫూర్తితో పంచాయతీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామ న్నారు. అందులో బాగంగానే త్వరలో అన్ని సంఘాలు కలిపి జేఏసీ ఏర్పాటు చేసే యోచలో ఉన్నామని అన్నారు. అందరూ కలిసి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామ పంచాయతీ ఉద్యోగులు వారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి బాబుగౌడ్, కారోబార్లు నాగయ్య, శ్రీనివాస్, లలిత, శ్యామల, సురేశ్, రాజు, రాజిరెడ్డి, చంద్రశేఖర్లు ఉన్నారు.

# సత్రంకాలనీలో అమ్మ మాట అంగన్వాడీ బాటర్యాలీ

*జనగామ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త :*

అంగన్వాడీలో పిల్లల నమోదు సంఖ్యను పెంచాలని ఇన్‌చార్జి సీడీపీఓ పూర్ణిమ తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని సత్రం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ వి.స్వర్ణలత ఆధ్వర్యంలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొత్తగా అంగన్వాడీకి నమోదైన పిల్లలు, తల్లులకు నూతన విధంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా అంగన్వాడీ స్కూల్‌లో రంగురంగుల ముక్కలు, డెకరేషన్‌లతో అలంకరణలు చేసుకొని పిల్లలకు ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఇన్‌చార్జి సీడీపీవో పూర్ణిమ





హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల నమోదు సంఖ్యనె పెంచాలని, అంగన్వాడీ విద్యార్థులకు ఆటపాటలద్వారా విద్యను అందించాలని, అలాగే గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్పెషల్‌గా ఎగ్‌బిర్యాని చేసి పెట్టడం జరిగిందన్నారు. ర్యాలీ కార్యక్రమంలో అంగన్వాడీ వచ్చే పిల్లలు, తల్లులు, అంగన్వాడీ టీచర్ స్వర్ణలత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సాకారం

*నెక్కొండ, జూన్ 10, ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పిచ్చకాయల బోడు తండ సీతారాంపురం గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల



హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సూర్య బానోత్ వీరన్న, భీమన్న, కొండల్ రెడ్డి, జక్కుల రాజు, పోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న భూభారతి సదస్సులు

*నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త*

మండలంలోని మంగళవారం భూభారతి రెవిన్యూ సదస్సులు లెంకాలపల్లి, నాగరాజుపల్లి గ్రామంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట ఆర్డీవో పోలం ఉమారాణి దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం బూభారతి కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. లెం



కాలపల్లి గ్రామంలో వంద దరఖా స్తులు, నాగరాజుపల్లి గ్రామంలో 171 దరఖాస్తులు రెవిన్యూ సదస్సుకు వచ్చినట్లు తహాసీల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# పెంచిన బస్‌పాస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి

*జనగామ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త :*



పెంచిన బస్‌పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని లేదంటే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జనగామ ఆర్‌టీసీ డిపోను ముట్టడిస్తామనిబీఆర్ఎస్వీ జనగామ జిల్లా కో-ఆర్డినేటర్డినేటర్‌రావుల తిరుమల్‌రెడ్డి హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు పాస్ ధరలను పెంచి విద్యార్థులపై, చిరుఉద్యోగులపై ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపడం సరికాదని, తెలంగాణ ప్రజలను దోచుకునే మీ అనుభవం, అవగాహనలేని ప్రభుత్వాన్ని నడపడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే పెంచిన బస్సు పాస్ ధరలను తగ్గించకుంటే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదన్నారు.

# 12నుంచి పాఠశాలలు పునః ప్రారంభం



*బచ్చన్నపేట, జూన్ 10 ప్రభాతవార్త:*

ఈనెల 12న పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వంట కార్మికుల ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా ఎన్నడూలేని విధంగా ఈ సంవత్సరం వంట కార్మికులకు ప్రభుత్వం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, కార్మికులు పరిశుభ్రతను పాటిస్తూ ప్రభుత్వం సూచించిన మేరకు మెనూ పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, వంట కార్మికులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో విద్యార్థి ప్రవేశాలకు ఆహ్వానం

*బచ్చన్నపేట, జూన్ 10 ప్రభాతవార్త:*

ఆదర్శ పాఠశాలలో విద్యార్థి ప్రవేశాలకు ఆహ్వానం అని ప్రిన్సిపాల్ భారతిదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు పాఠశాలలో నేరుగా విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడును అని తెలిపారు. ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశం కోరుకునే విద్యార్థులు పాఠశాలలో లభించు దరఖాస్తు నింపి దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజర్వేషన్ల ప్రకారం సీట్లను కేటాయించబడునని, దరఖాస్తుకు చివరితేదీ జూన్ 19వ తేదీ అని, మిగిలిన వివరాలకు ప్రిన్సిపాల్ సంప్రదించగలరు అని కోరారు.

# ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*తరిగొప్పుల, జూన్ 10 ప్రభాతవార్త :*



అనారోగ్య సమస్యతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి అంకుషాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ షబ్బీర్ (53) అనే వ్యక్తి గత మూడు సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడని, ఇదే తరుణంలో జీవితంపై విరక్తిచెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, మృతుని కుమారుడు సుభాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే నర్సంపేట అభివృద్ధి

**-హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- బిఆర్ఎస్ రాష్ట్ర రైతు సమన్వయ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి**



నర్సంపేట, జూన్ 10, (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ పార్టీ పాలనలోనే నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందిందని తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని బిఆర్ఎస్ రాష్ట్ర రైతు సమన్వయ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అధ్యక్షతన సిటిజన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నవి అని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు 420 హామీలను నెరవేర్చలేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల అరాచకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18నెలలు గడిచిన మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కూడా తీసుకురాలేదన్నారు. అశాస్త్రీయంగా గ్రామాలను మున్సిపాలిటీలో కలిపారు ప్రజలతో ఎలాంటి అభిప్రాయం తీసుకోలేదన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర పూరితంగా వార్డుల విభజన చేశారన్నారు. ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా వార్డుల విభజన జరిగిందన్నారు. వార్డుల వారీగా కేటాయించిన ఓటర్ల సంఖ్యలో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తుందన్నారు. అధికారులు, అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోను కాకుండా విభజనను పునఃసమీక్షించి శాస్త్రీయ పద్ధతిలో వార్డుల విభజన జరగాలని కోరుతున్నారు. నిజమైన పేదలకు అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని, పేదలను మభ్యపెట్టి లబ్ది పొందాలనుకుంటున్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు మోతె జయపాల్ రెడ్డి, మచ్చిక నరసయ్య, బండి రమేష్, రాంప్రసాద్, కడారి కుమారస్వామి, బండి ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, మాజీ కౌన్సిలర్స్, పట్టణ కమిటీ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు



నర్సంపేట, జూన్ 10, (ప్రభాతవార్త)

పదేండ్లు ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నప్పటికి ప్రజలకు ఒరిగిందేమి లేదనడం బిఆర్ఎస్ నాయకుల తెలివితక్కువ తనానికి నిదర్శనమన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500 గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ మొదలుకొని పలు సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ నాయకులకు కనపడటం లేదా అన్నారు. గడిచిన పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవాడికి కూడా ఇండ్లు కట్టివ్వలేని అసమర్ధ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను విమర్శించడం సరికాదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బిఆర్ఎస్ నాయకులకు ప్రజా సంక్షేమం గుర్తుకు వస్తుందన్నారు. పట్టణంలో ఒక్క డబులెబెడ్‌రూమ్ కూడా నిర్మించని నాయకులు ప్రజలను మోసం చేశారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూములు అసైన్డ్ భూములు గ్రీన్‌ల్యాండ్ భూములను కబ్జా చేసింది బిఆర్ఎస్ నాయకులు కాదా అని విమర్శించారు. సమావేశాలు పెట్టి మొసలి కన్నీరు కార్చినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ఎవరు లేరన్నారు. 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను నర్సంపేట నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని రానున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ నాయకులకు కర్రు కాల్చి వాతపెట్టడం ఖాయమన్నారు

# స్నేహ సంఘాల పనితీరు రాష్ట్రానికే ఆదర్శం

**-యునిసెఫ్ దక్షిణ భారత చీఫ్ డా.జలాలం తపస్సే**





చెన్నారావుపేట, జూన్ 10, (ప్రభాతవార్త)

చెన్నారావుపేట మండలంలోని స్నేహ సంఘాల పనితీరు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందని దక్షిణ భారత యునిసెఫ్ చీఫ్ డా.జలాలం తపస్సే అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో యునిసెఫ్ సహకారంతో ఆశా జ్యోతి మండల సమాఖ్య సౌజన్యంతో మండలంలోని జల్లి గ్రామంలో స్నేహ సంఘాల ముగింపు వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ మాట్లాడుతూ బాలికలకు విద్యార్థులకు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం ఎంతో మంచిదన్నారు. దీని కోసం స్నేహ సంఘాలు చేసిన పనితీరు ఎప్పటికి మరిచిపోలేమన్నారు. ఇలాంటి వేదిక గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఎలాంటి వివక్షత లేకుండా ప్రోత్సహించడం గర్వకారణమన్నారు.

**-మండలంలో స్నేహ సంగాలు ఏర్పాటు కావడం సంతోషకరం-ఎమ్మెల్యే దొంతి..**

కాగా చెన్నారావుపేట మండలంలో పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో స్నేహ సంఘాలు ఏర్పాటు కావడం సంతోషకరమని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. ఇలాంటి సంఘాలను ప్రోత్సహించాలన్నారు. నైపుణ్యం, విజ్ఞానం అద్భుతమైన ప్రతిభ పిల్లల్లో ఉందన్నారు.

**-బాలికలు ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలి - జిల్లాకలెక్టర్ సత్యశారద**

కాగా బాల్యం నుండే బాలికలు, విద్యార్థినీలు ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలు ఆరోగ్యం, పరిశుభ్రత పౌష్టికాహారం వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆరోగ్యవంతులుగా ఉంటేనే ఆయా రంగాల్లో రాణిస్తారన్నారు. స్నేహ సంఘాల ద్వారా ఇలాంటివి నెరవేరుతాయన్నారు. మండలానికి యునిసెఫ్ ప్రతినిధులు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రాజెక్టు సీనియర్ అద్యయిజర్ జమున, మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ, ఎంపిడిఓ శ్రీవాణి, ఎంఇఓ సరళ, సంస్థ సభ్యులు మురళి, మేరిజోన్, ఏపీఎంలు భవాని, దయాకర్, అనిత, ఏపిఎంలు అశోక్, ప్రేమ్‌రాజ్, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు



చెన్నారావుపేట, జూన్ 10, (ప్రభాతవార్త)

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో పెద్దమ్మతల్లిని జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు మంగళవారం దర్శించుకున్నారు. ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు మూడు రోజుల పాటు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ముదిరాజ్ కులస్తులు బోనాల సమర్పణతో వేడుకలు ముగిశాయి. కాగా రాల్లకుంట కట్టపై నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయాన్ని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలతో కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, మండల అధ్యక్షురాలు బండి పద్మ, మహిళా బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శిరీష, సునిత, మమత, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ముగ్దుంపురం, రాజపల్లి గ్రామాలను రెండు వార్డులుగా విభజించాలి



నర్సంపేట, జూన్ 10, (ప్రభాతవార్త)

మండలంలోని ముగ్దుంపురం, రాజపల్లి గ్రామాలు పురపాలక సంఘంలో విలీనమైనందున ముగ్దుంపురం రెండు గ్రామాలను రెండు వార్డులుగా విభజించాలని ముగ్దుంపురం గ్రామ ముఖ్యులు మంగళవారం స్థానిక కమిషనర్ కాటం భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. విలీనగ్రామమైన ముగ్దుంపురం అరకిలో మీటర్ ఉన్న గ్రామాన్ని ఆరు కిలో మీటర్ల పొడువుగా, మూడు వార్డులుగా నాలుగు ముక్కలు చేయడం సరికాదన్నారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముగ్దుంపురం, రాజపల్లి గ్రామాలను రెండు వార్డులుగా విభజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒదేలు, వీ. కుమారస్వామి, రమేష్, వీరన్న, కట్టయ్య, రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి



నర్సంపేట, జూన్ 10, (ప్రభాతవార్త)

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపిడిఓ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామాలలోని ప్రతి ఇంటి గడప గడపకు వెళ్లి అడ్మిషన్లు పెంచాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలలో అందరు భాగస్వాములు కావాలని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కాటం భాస్కర్, ఎంఇఓ కొర్ర సారయ్య, మెప్మా అధ్యక్షులు నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయొద్దు: నర్సంపేట సిఐ



నర్సంపేట, జూన్ 10, (ప్రభాతవార్త)

వాట్సప్‌లో గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏపికే ఫైల్స్ ఓపెన్ చెయవద్దని నర్సంపేట సిఐ రఘు అన్నారు. ఏపికే ఫైల్స్‌ను సైబర్ నేరస్తులు పంపి మీ ఫోన్‌ను వారి గుప్పిట్లోకి తీసుకుని ఆ తరువాత మీ ఫోన్‌కు వచ్చే ప్రతి మెసేజ్ బ్యాంకు లావాదేవీలను సైబర్ నేరగాళ్లు చదివి మీ బ్యాంకు ఖాతాను కొల్లగొడతారన్నారు. ఎవరైనా సైబర్ దాడికి గురైతే 1930 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సిఐ కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక బోర్డ్ ఏర్పాటు చేయాలి

*భూపాలపల్లి, జూన్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ముఖ్యమంత్రి సలహాదారు వేం. నరేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని, రాష్ట్రంలోని కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ బోర్డు ఏర్పాటు అవసరంపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ మరియు పబ్లిక్ సెక్టార్ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగ్ కార్మికులు మధ్యవర్తుల (ఏజెన్సీలు) ప్రమేయం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించే విధంగా తెలంగాణ అవుట్‌సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని జనక్ ప్రసాద్ ప్రతిపాదించారు. ఈ విధానంతో ప్రభుత్వానికి వార్షికంగా రూ.300-400 కోట్లు ఆదా కావడం సాధ్యమవుతుందని, అదే సమయంలో ఉద్యోగులకు ఏజెన్సీలకు వెళ్లే కమిషన్ మరియు జీఎస్టీ మినహా కనీసం రూ.4,000-5,000 అదనపు వేతన లాభం కలుగుతుందని వివరించారు. అలాగే ఈ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగులకు పథకం ప్రకారమైన జీతభత్యాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు వంటి ఈపీఎఫ్, ఈఎస్ఐ, ఆరోగ్య బీమా, ప్రసూతి



సెలవులు, ప్రమాద బీమా, మరియు పెన్షన్ లాంటి హక్కులు అందేలా చేయాలని ఉద్దేశమని తెలియజేశారు. ఈ ప్రతిపాదనను ఇప్పటికే పలు మార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన జనక్ ప్రసాద్ మంగళవారం ముఖ్యమంత్రి సలహాదారుతో మరింత సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా వేం. నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కాలాల్లో కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఈ తరహా సంస్కరణల ద్వారా సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది అని అన్నారు. ఈ ప్రతిపాదనను సీఎం దృష్టికి తీసుకెళ్ళి, సాధ్యమైనంత త్వరలో తెలంగాణ అవుట్‌సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్ బోర్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

*భూపాలపల్లి, జూన్ 10, ప్రభాతవార్త*




భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ 2 అంగన్వాడి కేంద్రం నందు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం, ర్యాలీ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఒ మల్లీశ్వరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు అందరూ కూడా అంగన్వాడి స్కూల్ నందు తప్పక చేరాలని కోరారు, అంగన్వాడి సెంటర్ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం పరచుకోవాలని, కిషోర బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని స్వీకరించి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రజిత, అంగన్వాడి టీచర్లు కే సుజాత, రమ, సుచరిత, అరుణ, ఉమామహేశ్వరి, సునీత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

*భూపాలపల్లి రూరల్, జూన్ 10, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని యస్ ఎంకొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపర్తి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి (యస్.యం) చేపట్టిన 5వ రోజు బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామంలోని యువజన సంఘాలను స్థానిక ప్రజాప్రతినిధులను, మహిళా సంఘాలు, అంగన్వాడీ కార్యకర్తల సమన్వయంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ , ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపర్తి హరిప్రసాద్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను వ్యక్తిగతంగా కలవడం జరుగుతుందని, బడి ఈడు పిల్లలందరినీ కొత్తపల్లి ఎస్ యం ప్రాథమిక పాఠశాలలో చేర్పడానికి



తల్లిదండ్రులు సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కామెడీ శ్రీధర్ రెడ్డి, మంత్రి లింగ మూర్తి, గ్రామ పెద్దలు , యువకులు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## కేటీకే 8వ గని ఫిట్ సెక్రటరీగా శ్రీనివాస్

*భూపాలపల్లి, జూన్ 10, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి కె టి కె 8వ గని ఫిట్ సెక్రటరీగా సంగం శ్రీనివాసును నియమించినట్లు బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి తెలిపారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్లు పేర్కొన్నారు. సంగం శ్రీనివాస్ నియామక పత్రాలను గని మేనేజర్ కు మంగళవారం అందజేసి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు షేక్ హుస్సేన్, బ్రాంచ్ సెక్రటరీ రవి కిరణ్, నాయకులు నవీన్ కుమార్, అప్పం రాములు, రమేష్, అజయ్, చంద్రావు, తిరుపతిరెడ్డి, సంతోష్ రెడ్డి, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.!!!సంగం శ్రీనివాస్ నియామకం పట్ల వ్యతిరేకత కేటీకే 8వ గని ఫిట్ సెక్రటరీగా సంగం శ్రీనివాస్ నియామకం పట్ల గనిలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఇప్పటివరకు కొనసాగిన ఫిట్ సెక్రటరీ కార్మికుల సమస్యల పట్ల పనిచేస్తూ వారి కోసం నిరంతరం శ్రమించావడని, ఈ క్రమంలో అకస్మాత్తుగా రాజీనామా చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కాగా గనిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించకుండా, గనిలో పనిచేస్తున్న సీనియర్ నాయకులను సంప్రదించకుండా, కొంతమంది నాయకులు స్వలాభం కోసం ఏకపక్షంగా హుటాహుటిన ఫిట్ సెక్రటరీని నియమించినట్లు పలువురు ఆరోపణ చేస్తున్నారు. ఇదే విధానం కొనసాగితే వచ్చే ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని ఆ గనికి చెందిన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రోస్టర్ రికార్డులను పరిశీలించిన లైజన్ ఆఫీసర్

*భూపాలపల్లి, జూన్ 10, ప్రభాతవార్త*




భూపాలపల్లి ఏరియాలలో పని చేస్తున్న ఎస్టి ఉద్యోగులకు సంబంధించిన రోస్టర్ రికార్డులను చీఫ్ లైజన్ ఆఫీసర్, జీఎం ఇల్లందు వీసం కృష్ణయ్య పరిశీలించారు. వీరికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఘనస్వాగతం పలికి శాలువా కప్పి, మొక్కను అందచేశారు. సింగరేణి అన్ని ఏరియాల వ్యాప్తంగా చేస్తున్న రోస్టర్ రికార్డుల పరిశీలనలో భాగంగా మంగళవారం జి.యం. కార్యాలయంలో భూపాలపల్లి ఏరియా పనిచేస్తున్న ఎస్.సి.డబ్ల్యు.ఏ. ఉద్యోగుల ఏరియా స్థాయి అంతర్గత నియామకాలు, పదోన్నతులలో షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ నియమాల అమలుకు సంబంధించిన రోస్టర్ రికార్డులను చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం క్రిష్ణయ్య, కమిటీ సభ్యులు ఎ.భాస్కర్ రావు, బి.నాగేశ్వరరావు పరిశీలించారు. అనంతరం ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో ఉన్నటువంటి ఖాళీలకు అనుగుణంగా చేపట్టిన నియామకాలు, పదోన్నతుల వివరాలను పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా ఏరియాలో అమలు చేస్తున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సివిల్ విభాగం ద్వారా నిర్వహిస్తున్న వివిధ కాంట్రాక్టులలో ఎస్.టి. రిజర్వేషన్ అమలును పరిశీలించారు. షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ నిష్పత్తి ప్రకారం వివిధ గనులు, విభాగాలలో ఉన్న ఖాళీలు నింపడానికి సరిపడా ఉద్యోగులు లేనందున, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులకు ఏరియాలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలు, అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఎస్ టి ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏటీఎం జోతి, డీజీఎం సివిల్ రవికుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుండు.రాజు, అసిస్టెంట్ సూపరిండెంట్ రవి, ఏరియా ఎస్టి లైజన్ ఆఫీసర్ కల్తీ రమేష్ , ఏరియా ఎస్‌టి. ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బి.మోహన్, హేమనాయక్, రాజునాయక్, రాములు, అనిల్ కుమార్ , వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన

*భూపాలపల్లి, జూన్ 10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం సాక్షి సీనియర్ రిపోర్టర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ కు నిరసనగా జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛకు సంకెళ్ల వేసే విధంగా సాక్షి సీనియర్ రిపోర్టర్ శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సింగరేణి కోటర్స్ లక్ష్యం

### రాత్రిపూట దొంగతనాలు.!

చెక్ పెట్టిన భూపాలపల్లి పోలీసులు ఆరుగురు అంతర్ జిల్లా దొంగల అరెస్టు వివరాలు వెల్లడించిన డిఎస్పి సంపత్ రావు భూపాలపల్లి రూరల్, జూన్ 10, ప్రభాత వార్త : గత కొద్దిరోజులుగా భూపాలపల్లి తో పాటు గణపురం మణుగూరు ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు అంతరాష్ట్ర ముఠా దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ పంపించినట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు వెల్లడించారు మంగళవారం తన ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు కు చెందిన దురిశెట్టి స్వామితో పాటు మైనాశివ వాంకుడోత్ సాయికుమార్ కురిమిళ్ళ రమేష్ షేక్ బాబావాలి నెరవట్ల అజయ్తో సహా సహకరించిన మరో వ్యక్తి దొరిశెట్టి శంకర్లను అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు వెల్లడించారు గత నెల 8వ తేదీ నుంచి 30వ తేదీ వరకు భూపాలపల్లి గణపురం ఏరియాలలో సింగరేణి క్వార్టర్స్నే టార్గెట్గా చేసుకొని 15 చోరీలకు పాల్పడినట్లు గుర్తించినట్లు ఆయన వెల్లడించారు ఇందులో భాగంగా వారి నుంచి 37.5 తులాల బంగారం రెండు కేజీల 125 గ్రాముల వెండి మూడు ద్విచక్ర వాహనాలు రెండు టీవీలు ఒక లాప్టాప్ ఒక హోమ్ థియేటర్ ఒక గ్యాస్ సిలిండర్ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించిన ఆయన మొత్తంగా వాటి విలువ 35 లక్షల 95 వేల 260 రూపాయలు ఉంటుందని స్పష్టం చేశారు ఈ సమావేశంలో సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు తో పాటు ఎస్ఐలు సాంబమూర్తి,రమేష్, రాజు,అశోక్ సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## -పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

*మరిపెడ,జూన్10,(ప్రభాతవార్త):*

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకున్నట్లైతే సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. మంగళవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై మండలస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి ద్వారా వ్యాపించే, వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ, చికిత్స అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామపంచాయతీ వారిగా రోగ నియంత్రణ చర్యలు, పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. త్రాగునీఠ పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలు, దోమ నియంత్రణకు చేపట్టాల్సిన స్ప్రే కార్యక్రమాలు, రోగుల సంరక్షణ మొదలైన అంశాలపై అవగాహన పెంపుకోవాలన్నారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి టబీని అంతం



చేయాలని కోరారు. డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి అధికారి తమ ప్రాంతాల్లో ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వర్షాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఎంపిడివో విజయ, మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి, ఎంపిఓ సోంలాల్‌నాయక్, పంచాయతీ పల్లె దవాఖాన సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



# పున:ప్రారంభానికి పాఠశాలలను సిద్ధంగా ఉంచాలి

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*

ఈ యేడాది విద్యాసంవత్సరం పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా పాఠశాలలను శానిటేషన్ చేసి సిద్ధంగా ఉంచాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుండి మండలాల ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండలస్థాయి ప్రత్యేక అధికారులకు ఎడ్యుకేషన్, హెల్త్, శానిటేషన్, న్యూట్రీషన్‌లపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు ఆదేశాలు జారీ చేశామని, అందులో భాగంగా రానున్న రెండు,మూడు రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం నేపథ్యంలో జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, వసతిగృహాలలో ప్రత్యేక శానిటేషన్ నిర్వహించాలని క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పై అంశాలను పరిశీలించి తనిఖీ చేయాలని ఆదేశించారు. వాతావరణంలో మార్పులు వస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాలు ప్రబలకుండా గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక శానిటేషన్ నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు బలవర్ధకమైన న్యూట్రిషన్ ఫుడ్ పక్కాగా అమలు చేయాలని నూతనంగా తెలిపిన ప్రకారం మెనూ పాటించాలన్నారు. జిల్లాలోని 18 మంది ప్రత్యేక అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ప్రకారం విద్యాసంస్థలు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లు తదితర ప్రదేశాలలో జరుగుతున్న శానిటేషన్లను పరిశీలించి సిద్ధపరుస్తున్నారన్నారు.

# వసతిగృహ ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

*మరిపెడ,జూన్10,(ప్రభాతవార్త):*

ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర కళాశాల వసతిగృహంలో 2025-26 సంవత్సరానికి గాను అర్హులైన విద్యార్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బాలుర కళాశాల వసతిగృహ అధికారిణి ఎస్.కల్పన కోరారు. ఇంటర్మీడియెట్ నుండి పిజి వరకు విద్యను అభ్యసించే విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సుమారు 100సీట్లు ఉన్నాయన్నారు. 20సీట్లు రెన్యూవల్ ఉండగా 80సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వసతిగృహంలో చేరదల్చుకున్న బాలురు 9948322446, 6305208131 నెంబర్లకు నాల్గవ తరగతి సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

# చెరువు శిఖం భూములకు ట్రెంచ్ ఏర్పాటు చేయాలి

*గార్ల, జూన్10 (ప్రభాతవార్త):*



గార్ల పెద్దచెరువులో కబ్జాకు గురైన చెరువు శిఖం భూములను కాపాడి వెంటనే శాశ్వతంగా ట్రంచ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని సిపిఎం, సిపిఐ, న్యూడెమోక్రసి, తెలంగాణ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యకు వినతిపత్రం అందించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మండలానికే తలమానికంగా మారిన గార్ల పెద్దచెరువులో 766సర్వే నంబర్‌లో శిఖం భూములు ఆక్రమణకు గురిఅయ్యాయని, వీటితో పాటు 457, 440సర్వేనంబర్లలలో ఉన్న 493 ఎకరాల ఎఫ్టిఎల్ భూములకు సర్వేచేపట్టి శాశ్వతంగా ట్రంచ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తక్షణమే హద్దులు గుర్తించి ట్రంచ్ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్లెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, న్యూడెమోక్రసి జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, సక్రు, నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, ఇమ్మడి గోవిందు, చింత ఎల్లయ్య, బొబ్బ ఉపేందర్‌రెడ్డి, బాగం లోకేశ్వరావు, సంగు నాగరాజు, మాళోత్ మాన్యనాయక్, రైతుసంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మోహన్, నాగేశ్వరావు, టిడిపి నాయకులు కత్తిసత్యం, తదితరులున్నారు.

# రైతు అభ్యున్నతియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

## -ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య

*గార్ల, జూన్10 (ప్రభాతవార్త):*



భూసమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు శాశ్వత పరిష్కరించాలనే భూభారతి నూతన చట్టాను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి రైతు అభ్యున్నతియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. రైతుల భూసమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవిన్యూ చట్టంలో భాగంగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతుల నుండి ధరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. గతంలో తమ పరిధిలో లేని అనేక భూసమస్యలకు కొత్తగా రూపొందించిన భూభారతి నూతన చట్టంలో అనేక మార్గాలున్నాయని సూచించారు. ఈనెల20 వరకు కొనసాగే రెవిన్యూ సదస్సులను ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం భూసమస్యలున్న రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, తహశీల్దార్ శారధ, ఎంపిడిఓ మంగమ్మ, రెవిన్యూ సిబ్బంది, గ్రామపంచాయితీ కార్యదర్శి కిషన్, కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, రైతులు, తదితరులున్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

## -జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్

*మహబూబాబాద్ టౌన్,జూన్10,(ప్రభాతవార్త):*



వర్షాకాల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ తెలిపారు. మంగళవారం ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, వైరల్‌ఫీవర్లు, టైఫాయిడ్ మొదలగు వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్, గ్యాంబుషియా చేపల వాడకంపై దృష్టిపెట్టాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో ఔషధాలు, పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. అదేవిధంగా ఆయా మండల వైద్యాధికారులు ప్రతి వారానికి నివేదికలు పంపించాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణం స్పందించేలా రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్లు వడ్డెబోయిన శ్రీనివాస్, రామకృష్ణ, హెచ్ఈవో కేలన్‌స్వామి, రాపిడ్ రెస్పాండ్ స్టీమ్ హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, కె.వి రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంట మార్పిడి విధానంతో అభివృద్ధి సాధించాలి

*గార్ల, జూన్10 (ప్రభాతవార్త):*

ప్రతియేటా మూసపద్ధతిలో ఒకేపంట సాగుచేయకుండా పంట మార్పిడి విధానం అవలంభించి అభ్యున్నతి సాధించాలని జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ఆయిల్‌ఫాం పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగుచేసి నికర ఆధాయం పొందాలని సూచించారు. పంటమార్పిడి విధానంతో భీడపీడల బెడద లేకుండ ఉండటమే కాక భూసారం వృద్ధి చెందుతున్నారు. నాలుగు సంవత్సరాల పాటు అంతరపంటలు సాగు చేసుకోవచ్చని, ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. ఆయిల్‌ఫాం పంటల సాగు చేసుకోవాలని ఎకరాకు మొక్కలకు 11600, అంతర పంటల సాగుకు నాలుగు సంవత్సరాలకు 4200 చొప్పున 16800, బిందు సేద్యానికి 22518 మొత్తం కలిపి 50918 రాయితీ పొందవచ్చని సూచించారు. ఆయిల్‌ఫాం పంటలు సాగుచేయదలుచుకున్న వారు ఉద్యాన అధికారులను సంప్రదించాలని యన కోహెచ్‌ఓ -ారులు కిరణ్, రాజ్యలక్ష్మీ, పూజిత, మేఘన, రైతులు, తదితరులున్నారు.

# ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్న వారికి నోటీసులు జారీ

*బయ్యారం,జూన్10,(ప్రభాతవార్త):*

గత కొన్ని రోజులుగా బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్ ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరువ్యాపారులకు, ఇతర నిర్మాణాలు చేపట్టినట్లు పోలీసుల దృష్టికి రావడంతో ఎస్సై తిరుపతి రోడ్డును ఆక్రమించిన వారికి నోటీసులు అందజేశారుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్త

ఇనుగుర్తి-ప్రభాతవార్త:



రైతులు ఆధునిక పద్ధతులు అధిక దిగుబడి సాధించడానికి కావలసిన నైపుణ్యాలు తెలుసుకొని తమ సందేహాలను తీర్చుకోవడానికి స్వయంగా శాస్త్రవేత్తలను గ్రామాలకు పంపి విస్తృతంగా చర్చించడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయాలు చేపట్టిన మెగా కార్యక్రమమే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం అని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రధాన శాస్త్రవేత్తలు మాలతి, రాంబాబు అన్నారు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇనుగుర్తి,చిన్న ముప్పారం, కోమటిపల్లి,చిన్ననాగారం గ్రామాల రైతులకు వానాకాలం పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ ఆధునిక యంత్ర పరికరాలను ఉపయోగించుకునే వ్యవసాయాన్ని ఏ విధంగా మార్చుకోవచ్చో వివరించారు వరిలో నాట్లు వేయకుండా నేరుగా వెదజల్లే డ్రం సీడ్ ద్వారా వరి సాగు చేయవచ్చు అని పత్తిలో నూతన సాగు విధానం అయిన అధికసాంద్రత పత్తి సాగు విధానం రసాయన ఎరువులు రసాయన మందులు వాడకుండా సేంద్రియ పద్ధతిలో సాగు విధానం ఉద్యాన పంటలైన పసుపు, మిర్చి, కూరగాయలు మరియు డ్రిప్పు వినియోగంపై అవగాహన కల్పించారు వివిధ పంటలపై యజమాన్య పద్ధతులు చీడపీడల నియంత్రణ రైతుల అనుభవాలు రైతు సందేహాలను నివృత్తి చేశారు అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య మహేందర్ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో సాగు విధానం ఆవరాల పంటల సాగు పామాయిల్ పంట మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన కల్పిస్తు భూమి పట్టా ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు గుర్తింపు కార్డు లో నమోదు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ కొట్టం రాము,వ్యవసాయ విస్తరణ అధికారులు భాస్కర్,ముజాహిద్ మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్ ఓ ఆర్ చట్టం అమలు చేయాలి

### మున్సిపల్ 3 వ వార్డు కౌన్సిలర్ సంతోష్

పరకాల -ప్రభాత వార్త:



సాదా బైనామను పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పరకాల, మాదారం శివారు వ్యవసాయ భూములకు ఆర్ఓఆర్ 13(బి) 13(డి) ఆక్ట్ ని అమలు చేయాలని మున్సిపల్ 3 వ వార్డు కౌన్సిలర్ పోరండ్ల సంతోష్ కోరారు. ఈ సందర్భంగా పోరండ్ల సంతోష్ మాటా డుతూ పరకాల పట్టణం 2013 లో గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీగా అవతరించి ందన్నారు .గతంలో సాదా బైనమ తో అనేక వ్యవసాయ భూములు క్రయ విక్రయాలు జరిగాయని తెలిపారు.పరకాల శివారు సుమారు 3000 ఎకరాలు మాదారం శివారు సుమారు 2000 ఎకరాలతో విస్తీర్ణం గత12 సంవత్సరాల నుండి పరకాల పట్టణంలో సాదా బైనామా అమలు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతూ పట్టాదార్ పాస్ బుక్ లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోలే కపోతున్నారన్నారు. రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీ వ్యవసాయ పని ముట్లు, బ్యాంకు వ్యవసాయ రుణాలను, పడించిన ధాన్యాన్ని విక్రయాలు చేసినప్పుడు పట్టాదారు పాస్ పుస్తకాలు కావాలని సంబంధిత అధికారులు అడగడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో తీవ్ర మనోవేదనకు గురవుతూ, రైతులు తీవ్ర స్థాయిలో తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారని చెప్పారు. 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం సాదా బైనామాను అమలు పరుస్తామని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు రైతులు హర్షం వ్యక్తం చేశారని ,కానీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వము మున్సిపాలిటీలో సాదా బైనామ అమలు చేయకుండా రైతుల పాలిట శాపంగా మారిందన్నారు.అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి బంగాళాఖాతంలో పారిస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించగానే రైతులు సంతోషం వ్యక్తం పరుస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని రావడం జరిగిందనీ పేర్కొ న్నారు.అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేవలం తన అమాత్యులకు అప్పటి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన నియోజకవర్గ పాలకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ భూములకు ప్రత్యేక జీ వో ద్వారా సాదా బైనామను అమలు చేయించుకున్నారని ,అదే జీ వో ను పరకాల మున్సిపాలిటీకి వర్తింపజేసే విధంగా ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని పరకాల స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని రైతుల పక్షాన పోరండ్ల సంతోష్ కోరారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దు చేసి, భూభారతి చట్టం అమలులో తీసుకురావడం జరిగిందనీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్న క్రమంలో సాదా బైనా మాలు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హన్మ కొండ జిల్లా కలెక్టర్ ని విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రైతులకు అవగాహన సదస్సు

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 10




భూభారతిపై చట్టం గురించి వివరించేందుకు స్థానిక తహసిల్దార్,ఈరోజు పెరిక వేడు, కొత్తూరు.గ్రామాలలో శ్రీయుత గౌరవ. శ్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో శ్రీయుత గౌరవ . సత్యపాల్ రెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి వరంగల్ గారు పాల్గొని భూభారతి చట్టంపైరైతులకు అవగాహన కల్పించినారు. మరియు భూమి సమస్య లు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపినారు. మరియు. ఇట్టి కార్యక్రమం మూలో. బి. శ్రీవాసరెడ్డి. కిరణ్ కుమారి.చంద్రమోహన్.సంధ్యా రాణి.వీరాస్వామి. సర్వేర్. వెంకటే కార్యదర్శి,మురళి, స్వప్న, ఎల్లయ్య, నర్సయ్య. అంకూ స్. రికార్డు అసిస్టెంటులు పాలుగోన్నారు.

## మూడు నెలల రేషన్ తో రేషన్ డీలర్లు, ప్రజలు పరేషాన్

పరకాల -ప్రభాత వార్త:

వర్షాకాలం ప్రతికూల పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని జూన్ 1 నుంచి పంపిణీ చేస్తున్నారు.మూడు నెలల బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ క్రమంలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని డీలర్లు వాపోతున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి ఆరుసార్లు బయోమెట్రికేషన్ తీసుకోవడం ఇబ్బందికరంగా మారిందని డీలర్లు వాపోతున్నారు. వేర్వేరుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బియ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బియ్యం వేర్వేరుగా పంపిణీ చేయాల్సి రావడంతో తీవ్ర ఆలస్యంతో పాటు డీలర్లు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ఎస్ఎఫ్ఎ కార్డులకు కేంద్రం ఇచ్చే అయిదు కిలోలకు, రాష్ట్రం ఒకకిల కలిపి ఒక్కో యూనిట్కు 6 కిలోలు పంపిణీ చేస్తుంది. వీటికి వేరువేరుగా డీలర్లు బయోమెట్రికేషన్ చేస్తున్నారు. ఇలా ప్రతినెల రెండుసార్లు బయోమెట్రికేషన్ చేస్తుండగా ఈసారి మూడు నెలల రేషన్ కు ఆరుసార్లు బయోమెట్రికేషన్ తీసుకోవాల్సి వస్తుంది. గ్రామాల్లో నెట్వర్క్ లేకపోవడం, సర్వర్ డౌన్ అవ్వడం ఈపాస్ మిషన్లు మొరాయించడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.డీలర్లు, ప్రజలు మూడు నెలలకు సరిపడ రేషన్ తీసుకోవడంలో పడుతున్న బాధలను ప్రభుత్వాలు గ్రహించి ఆరుసార్లు బయోమెట్రికేషన్ తీసుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఆరు కిలోలకు ఒకసారి బయోమెట్రికేషన్ చొప్పున మూడు నెలలకు మూడుసార్లు మాత్రమే బయోమెట్రికేషన్ తీసుకొని బియ్యం పంపిణీ చేసేలా డీలర్లు,ప్రజలు కోరుతున్నారు.

తొర్రూరు వార్త

## ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

నర్సింహులపేట జూన్ 10 ప్రభాతవార్త:



నర్సింహులపేట మండల ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీని మంగళవారం మానుకోట జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సుభాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా కొమ్ము మధు ప్రధాన కార్యదర్శిగా పంజా సుమన్ కోశాధికారిగా చిర్ర శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మధు మాట్లాడుతూ తన ఎంపిక కు చేసిన ప్రతి ఒక్కరికి అభినందన తెలియజేస్తూ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సమస్యల పరిష్కార సాధన కోసం ఎల్లప్పుడూ ముందు ఉండి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వెంకటేష్ కే రవీందర్ ఫక్రుద్దీన్ బాబురావు సోమేష్ రాంబాబు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో పాఠశాలల పునః ప్రారంభం చేయాలి

### ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు

పరకాల జూన్ 10( ప్రభాత వార్త)

జూన్ 12 న పాఠశాలల పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకుని పాఠ శాలను అందంగా తీర్చిదిద్ది పండుగ వాతావరణంలో పునః ప్రారంభం చేయా లని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజ నేయులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ,అంగన్వాడీ టీచర్ ఆశా ,పేరెంట్స్ కమిటీ సభ్యులు ,వీఓ, లైన్ మెన్ లతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనానికి సంబంధించి బియ్యం ఇతర దినుసులు సరిగా ఉండేలా చూడాలని సూచించారు. అలాగే స్కూల్ యూనిఫాం నోట్ బుక్స్ పంపిణీ కొరకు సిద్ధంగా ఉంచుకోవాలని మరుగుదొడ్లు , నీటి సరఫరా ఎలక్ట్రిసిటీ మొత్తం సరిగా ఉండేలా చూడాలని కోరారు.పంచాయతీ కార్యదర్శులు వచ్చే రెండు రోజులు సిబ్బందిని పంపించి పాఠశాల పరిసరాలను మొత్తం శుభ్రం చేయాలని ఆదేశించారు.

## కుల సంఘ భవనాలకు స్థలం కేటాయించాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 సందర్భంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ గ్రామ సభను మంగళవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో మండల ఇన్చార్జి తహసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన చట్టాలపై లబ్దిదారులకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులు స్వీకరణ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని రామాలయం ఆవరణలో సర్వేనెంబర్ 319 ప్రభుత్వ భూమి లో అన్ని కుల సంఘాల భవనాల నిర్మించుకోవడానికి అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానించిందని ఇట్టి కుల సంఘ భవనాల నిర్మాణానికి రెవెన్యూ పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ మండల ఇన్చార్జ్ తహసీల్దార్ కిరణ్ కుమార్ కి మంగళవారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ ఊట్కూరి మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ అక్కా పెల్లి రాజేశం, బిజెపి మాజీ మండల అధ్యక్షులు అక్క పెల్లి రవీందర్, గ్రామంలోని వివిధ సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 11 సంవత్సరాల నరేంద్ర మోదీ ప్రభుత్వం....

## అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

ప్రధానిగా నరేంద్ర మోదీ 3వ సారి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నాయకత్వంలో మంగళవారం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 11 సంవత్సరాల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 370 ఆర్టికల్స్ రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ బిల్లు వంటి సాహసోపితమైన నిర్ణయాలను నరేంద్ర మోదీ చేపట్టి విజయం సాధించారని గుర్తు చేశారు. పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ముష్కరులను హతమార్చిన తీరును యావత్ ప్రపంచమే మెచ్చుకుందని అన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా రెండుసార్లు విజయ ఢంకా మోగించి కరీంనగర్ ప్రజల అభివృద్ధి తన ధ్యేయమని అహర్నిశలు, నిరంతరం కష్టపడుతున్న బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, బొంగోని అశోక్ గౌడ్, స్వామి కుమార్, కందారం వెంకటేష్, రాజూరి కిరణ్, బూత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్, గంగాధర్ చారి, సుంకపాక ప్రభు, పాలోజు రాజేంద్రప్రసాద్, జనగామ లక్ష్మణ్, ఇల్లందుల బాలయ్య, సారంపల్లి రాజు, ఐలయ్య, హనుమంత రెడ్డి, చంద్రయ్య, నవీన్, తిప్పరవేని శ్రీనివాస్, రెడ్డవేని రాజు, నాయిని నాగరాజు, బుర్ర ప్రదీప్, గడ్డమీది నరేష్, కళ్యాణం అనిల్, రేండ్ల మహేందర్, చిలుముల రమేష్, సావన్ పల్లి మధు, శ్రావణపల్లి అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో విజయం ఖాయం

## -- మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో బిజెపిదే హవా అని మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ



మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా నాయకులు అలివేణి స్వామి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ముందుకు సాగుతుందని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి హయాంలో ప్రతి పల్లెల్లో అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచులుగా కమలాపూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల బూత్ అధ్యక్షులు, బూత్ ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ ఆఫీసులో నిరుపేద పిల్లలకు బుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, దొంగల భాస్కర్, మైస మహేందర్, మురళి, దొడ్డే సదానందం, పిడుగు భాగ్యలక్ష్మి, ఆడెపు కిరణ్, దొడ్డ శ్రీకాంత్, శివ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి. సజ్జు, పంజాల అజయ్, విన్ను, సన్ని, రాజ్ కుమార్, దౌలత్ పాషా, సందీప్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహా లింగమయ్య దేవస్థానం వరకు రైల్వే వంతెన నిర్మాణానికి తగు చర్యలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామం నుండి శ్రీ మహా లింగమయ్య దేవస్థానం వరకు రైల్వే వంతెన నిర్మాణం కోసం క్షేత్ర స్థాయి పరిశీలన



జరిగింది. మంగళవారం రెవెన్యూ శాఖ ఆర్డీవో రమేష్ రాథోడ్, మండల తహశీల్దార్ సురేష్, రైల్వే ఏడిఈ బండారి మనోజ్ కుమార్ గుప్తా, ఆర్ అండ్ బి అధికారులు, కమలాపూర్, ఉప్పల్ పంచాయితీ రాజ్ అధికారులు కలిసి వంతెన నిర్మాణం కోసం తగు చర్చలు జరిపారు. ఈ పరిశీలన తర్వాత శ్రీ మహా లింగమయ్య దేవస్థానం చైర్మన్ పూసాల ప్రకాశం వంతెన నిర్మాణం కోసం అధికారులు సుముకంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు, ర్యాకం మొండయ్య, దేవస్థానం కమిటి సభ్యులు రావుల రమేష్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు. వంతెన నిర్మాణం కోసం ప్రజలు ఎన్నో రోజులుగా విన్నపం చేస్తున్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి

## -- డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నుండి జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ, డిప్యూటి డిఎంహెచ్వో డాక్టర్ చందు, పిఓఎంసి హెచ్ డాక్టర్ సన జవేరియా లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రతి మంగళవారం, శుక్రవారం ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని, వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకోవాలని, సుమారు 56 రకాల వైద్య పరీక్షలు చేస్తారని, ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి నష్టపోకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా డ్రై డే మీద అవగాహన కల్పించారు. ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**-- జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం - 1 ఆకస్మిక తనిఖీ...**

డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ ఆరోగ్య ఉప కేంద్రం -1 ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపకేంద్రం హాజరు పట్టిక రికార్డులను తనిఖీ చేసి పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందులను పరిశీలించారు. ఎన్‌సిడి క్లినిక్ లోని అధిక రక్తపోటు, దయాబెటిస్ రోగుల వివరాలను, వారికి అందుతున్న మందుల వివరాల నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి, పిఓఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా, జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్ లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకుడు పోడేటి బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో బహుజనులకు పెద్దపీట వేసినందుకు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను భుజాన ఎత్తుకొని ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజానీకం సంపూర్ణ మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు ఎస్సీలైన గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు, బిసి అయిన వాకాటి శ్రీహరికి, ఎస్టి అయిన రామచంద్రనాయక్ కు డిప్యూటి స్పీకర్ పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బహుజనుల పట్ల తన నిబద్ధతను చాటిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మార్కెట్ డైరెక్టర్లు, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సులో రైతులకు మరింత అందుబాటులోకి భూమి రికార్డులు

## -- హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో భూ భారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, భూములకు సంబంధించిన సమస్యలు, భూ భారతి వెబ్‌సైట్ ద్వారా రైతులకు లభించే ప్రయోజనాల గురించి చర్చించారు. భూ భారతి వెబ్‌సైట్ రైతులకు ఎలా ఉపయోగపడుతుందో, వారి సమస్యలను ఎలా పరిష్కరిస్తుందో ఆర్డీవో రమేష్ రాథోడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వారి భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి, భూభారతి వెబ్‌సైట్ వినియోగం గురించి మరింత అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సురేష్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, మార్కెట్ డైరెక్టర్ మిల్కూరు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు కొండ రమేష్, కాంగ్రెస్ నాయకులు మారేపల్లి మహేష్, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

*భూపాలపల్లి, జూన్ 10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 28 కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన వంట మనుషులకు ఒకరోజు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమము జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వము విద్య వైద్యము వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని విద్యను ప్రథమ ప్రాధాన్యతగా ప్రభుత్వము గుర్తించిందని, దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో విద్య కీలకపాత్ర వహిస్తున్నందుకు విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారము అందించారు దానికి కృషి చేస్తున్నదని దీని కొరకు ఈరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, తెలిపారు మధ్యాహ్నం లోపల సమతుల ఆహ్వానాన్ని ఇవ్వడానికి ప్రాధాన్యత ప్రభుత్వ దృష్టి పెట్టిందని ప్రధానోపాధ్యాయులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మధ్యాహ్నం భోజనమును నిర్వహించవలెనని వారు తెలియజేశారు. ఆరోగ్యకరమైన పిల్లలే రేపు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తారని, వారిని మనము కాపాడుకోవాల్సిన బాధ్యత మనదానని వారికి జ్ఞాపకమైనటువంటి విద్యను అందించాలని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరము జిల్లా వ్యాప్తంగా మొదటి ఐదుగురు విద్యార్థులకు ప్రత్యేక బహుమతి ఇస్తానని వారు



తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులందరూ విద్యార్థులను శ్రద్ధతో చదివించి 100!! ఫలితాలు రాబట్టడానికి పదోతరగతిలో కృషి చేయాలని వారు తెలియజేశారు. ఎల్లుండి పాఠశాలలు మొదలు కాబోతున్నవి. ఈ విద్యా సంవత్సరం పండగ వాతావరణం లో ప్రతి ప్రధానోపాధ్యాయులు గ్రామంలో ఉన్న అధికారులను ప్రజాప్రతినిధులను విద్యావంతులను పాఠశాలకు ఆహ్వానించి విద్య యొక్క ఆవశ్యకతను వివరించి ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమన్వయకర్త సామల రమేష్ క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు పిల్లల అభివృద్ధికి పునాదులు.

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల నమోదు, మరియు కార్యక్రమ ప్రచార పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులని, వాటి ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ నెల జూన్ 10 నుండి 17వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంపై విస్తృత ప్రచార ర్యాలీలు , గ్రామాలలో టాం టాం లు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ ఆధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ.. ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహించాలని,



అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, వారిని చైతన్యపరచాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో మహదేవపూర్ సిడిపిఓ రాధిక మరియు ఇతర సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లకు కార్యక్రమ అమలుపై తగిన దిశానిర్దేశం చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు.

*మహాముత్తారం, జూన్ 10, ప్రభాతవార్త*

, భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని యామాన్ పల్లి ప్రభుత్వ, ప్రాథమిక పాఠశాల బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి ఎం. రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలను ఈ ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలని, మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రస్తుతము ఉపాధ్యాయుల కొరత పెద్దగా ఏమీ లేదని, కాబట్టి మండల, గ్రామాల ప్రజలు విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ




పాఠశాలలకే పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి. రమేష్, ఉపాధ్యాయులు ఏ. తిరుపతి, భాగ్యలక్ష్మి, అరుణ, ప్రమోద, స్వాతి, మరియు కిరణ్ కుమార్ లతో పాటు విద్యార్థులు, గ్రామ ప్రజలు కూడా పాల్గొన్నారు.

## బీటీ III విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవు.

*.చిట్యాల, జూన్ 10 ప్రభాత వార్త*



: ప్రస్తుత వర్షాకాల సీజన్ లో రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి రసీదులు పొందాలని భూపాలపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ రమేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు అన్నారు. మండల కేంద్రంలో వివిధ విత్తన విక్రయాల షాపులను వారు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటి 111 పత్తి విత్తనాలను ప్రభుత్వం నిషేధించిందని స్పష్టం చేశారు. ఇలాంటి రకం విత్తనాలను రైతులు కొనుగోలు చేయరాదని సూచించారు. వ్యాపారస్తులు, నకిలీ, నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈవో రమణ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వత్తిడి తగ్గించనున్న యోగా

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహిస్తున్న యోగశిక్షణా తరగతులకు మంగళవారం జిల్లా ఎస్పీ నరసింహ హాజరై సిబ్బందితో కలిసి యోగ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, మానసికంగా స్థిరంగా ఉంటారని బలంగా ఉంటారని అని అన్నారు. నిత్యం విధుల నిర్వహణతో ఉంటున్న సిబ్బంది యోగ చేయడం వల్ల వత్తిడి తగ్గి మంచి ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడానికి యోగా ఉపయోగపడుతుంది అన్నారు. మనసు నిశ్చలంగా ఉంటే పనిపై ద్యాస, సంకల్పం ఉంటుంది అన్నారు. శాంతి యుత సమాజ నిర్మాణంలో పోలీసులు నిత్యం కృషి చేస్తున్నారు అన్నారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు విశ్రాంతి సమయంలో సిబ్బంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు. ఈ యోగా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారం రోజుల పాటు యోగా శిక్షణ ఇచ్చిన యోగా గురువు పాపిరెడ్డి ని ఎస్పీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఆర్ఎస్ఐ మహేష్, సురేష్, అశోక్, సిబ్బంది ఉన్నారు.

## కందిబండలో బడిబాట - కరపత్రాలతో ఇంటింటి ప్రచారం

*మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త*



మండలంలోని కందిబండ గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల సారథ్యంలో బడిబాట కరపత్రాలతో ఇంటింటి ప్రచార కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించారు. కందిబండ గ్రామంలోగల పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియం, కంప్యూటర్ల ద్వారా డిజిటల్ క్లాసులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంప్యూటర్ విద్య అందిస్తున్నామని, ఉచితంగా రుచికరమైన నాణ్యవంతమైన మధ్యాహ్న భోజనము, పాఠ్య పుస్తకములు, నోటుపుస్తకములు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నామని, ప్రభుత్వం, విద్యాశాఖ కల్పిస్తున్న అనేక సదుపాయాలను, సౌకర్యాలనుఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని, తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, గ్రామంలో గల ప్రతి ఇంటిలో కోరారు. ఈ కార్యక్రమాలలో గంప అనిల్కుమార్, నాగేశ్వరరావు, రోశిరెడ్డి, కృష్ణకుమారి, మోహన్‌రెడ్డి, బాలరాజు, అడవిరాముడు, ఉపేంద్రయ్య, షేక్ జాఫర్, శాలే సుదాకర్, వీరన్న, శ్రీలక్ష్మితోపాటుగ్రామపెద్దలు, సమభావన సంఘాల మహిళలు, ప్రజలు, స్కూల్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల పంపిణీలో పారదర్శకత జవాబుదారితనం కలిగి ఉండాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

*కాటారం, జూన్ 10, ప్రభాతవార్తనిత్యావసర*

వస్తువుల పంపిణీలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం కాటారం మండలంలోని గారెపల్లి, ధన్వాడ గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగాఅదనపు కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం మరియు పిడీఎస్



ప్రయోజనాలు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

దుగ్గొండి, జూన్ 10, (ప్రభాతవార్త)

గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యసాగర్, వేణుగోపాలచారి చైర్ పర్సన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక జరిగింది. ఈ సందర్భంగా తిమ్మంపేట గ్రామంలో ఏజిఎల్ అగ్రికల్చర్ విద్యుత్ సరఫరా లైన్ వేరు లేక పోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజుకు 20 నుండి 30 సార్లు విద్యుత్ సరఫరాకు



అంతరాయం జరుగుతుందన్నారు. ఇంటి వద్దనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులు ఉద్యోగం చేసుకుంటున్నారన్నారు. ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రం అందజేశారు. విద్యుత్ అధికారులు ఈ సమస్యను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేసి గ్రామానికి వచ్చే విద్యుత్ సరఫరా ఎటువంటి ఆటంకం కలగకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని నివేదిక ద్వారా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకం 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందరికి వర్తించడం లేదని అధికారులను అడుగగా సర్వీస్ నెంబర్‌పై బకాయి ఉంది. అట్టి బకాయి చెల్లించాలని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.చరణ్‌రాజ్, ఫైనాన్స్ మెంబర్ కే.రమేష్, మెంబర్ ఆఫ్ టెక్నికల్ మందారపు రమణారావు, డైరెక్టర్ డీఈ, ఏడీ, ఏఈలు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

దుగ్గొండి, జూన్ 10, (ప్రభాతవార్త)

పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ ఇండ్ల డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కోతి మమత అన్నారు. మంగళవారం మండలంలోని పొనకల్ గ్రామంలో స్రవంతి-అశోక్‌ల ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసే కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి గుర్రపు కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ శతాబ్ద కాలం తర్వాత పేదోడి సొంతింటి నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. పేద ప్రజల కనీస అవసరాలను తీర్చి వారి అభివృద్ధికి కృషి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ



అధ్యక్షులు బండి శ్రీనివాస్, గ్రామ మహిళా అధ్యక్షురాలు ముత్యాల కల్పన, ముఖ్య నాయకులు, ఇందిరమ్మ కమిటి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

నెక్కొండ, జూన్ 10, (ప్రభాతవార్త)

పంచాయతి కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్యశారదదేవికి మంగళవారం కార్యదర్శులు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ఫేషియల్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా అటెండెన్స్ వేయడం ఇబ్బందికరంగా మారిందని, అలాగే



గత 18 నెలల నుంచి ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు విడుదల కాకపోవడం గ్రామ పంచాయతీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారిందని, పంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్లు, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలని కలెక్టర్‌కి, జిల్లా పంచాయతీ అధికారి వివరివచంఆరు. ఈ కార్యక్రమంలో వరంగల్ పంచాయతీ కార్యదర్శులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

దుగ్గొండి, జూన్ 10, (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమంచ రవికుమార్ అన్నారు. మండలంలోని దేశాయిపల్లి, లక్ష్మీపురం, రేబల్లె గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించి పాఠశాలలను భలోపేతం చేసే విధంగా చేయాలన్నారు. సర్కారు పాఠశాలలో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. తరగతి గదుల్లో డిజిటల్ తరగతులు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, రవాణాసౌకర్యం, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనం, పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందే విధంగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వీన్, ఫాతిమ, ఇంద్రసేనారెడ్డి, వాణి, అనంతరెడ్డి, రఘుపతి,



ఉమారాణి, పవన్‌కుమార్, కోమల, రాజయ్య, పోలోజు భిక్షపతి, మహేష్, ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి దిలిప్‌కుమార్, సిఎ రజిత తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతుల సమస్యల పరిష్కారం



దుగ్గొండి, జూన్ 10, (ప్రభాతవార్త)

భూభారతితో రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని డిప్యూటి తహసీల్దార్ ఉమ అన్నారు. మండలంలోని వెంకటాపురం, రేబల్లె గ్రామంలో మంగళవారం భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదాబైనామా చేసుకొని రైతులు సర్వే నెంబర్‌లో తప్పులు, పట్టాదారు పుస్తకంలో తప్పులు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రైతుల నుండి 162 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌వో పవన్, అనిత, రాజేందర్, సారంగం, రంజిత్, బిక్షపతి, రైతులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసైన వ్యక్తి మృతి

నెక్కొండ, జూన్ 10, (ప్రభాతవార్త)



మద్యానికి బానిస అయిన ఓ వ్యక్తి అనారోగ్యానికి లోనై మృతిచెందిన సంఘటన నెక్కొండలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వాంకుడోతు బద్య(38) అనే నల్లబెల్లి మండలం బుజ్జుతండా, గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన వ్యక్తి మద్యానికి బానిసై తన భార్య పిల్లలను వదిలి నెక్కొండ గ్రామంలో చిత్తుకాగితాలు ఎదురుకుంటూ గ్రామంలో తిరుగుతూ అక్కడ ఇక్కడ పడుకునేవాడు. ఈ క్రమంలో అధికంగా మద్యం తాగి, అనారోగ్యానికి లోనై ఉదయం నెక్కొండ హైస్కూల్ ప్రాంతంలో 8గంటల సమయంలో మృతిచెంది ఉన్నట్లు మృతుని భార్య వాంకుడోతు శాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం



చెన్నారావుపేట, జూన్ 10, (ప్రభాతవార్త)

మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని పాపయ్యపేట, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో చంద్రుతండాలో ర్యాలీ నిర్వహించారు. కరపత్రాలు, బ్యానర్లు చేబూని వాడవాడన తిరిగారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరు వసతులు, విద్య, పలు అంశాలపైన వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం కే.కృష్ణమూర్తి, వెంకటరమణ, సిహెచ్.హరి, టి.బిక్షపతి, శ్రీనివాస్, షహేద, జాస్మిన్, అనిత, మహబూబ్, సిఆర్‌పి బాలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వారి ఆధ్వర్యంలో అక్కల్‌చెడతో పాటు వివిధ తండాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎంఇవో సరళ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌కు నూతన భవనం ఏర్పాటు చేయాలి



నల్లబెల్లి, జూన్ 10, (ప్రభాతవార్త)

బీసీ హాస్టల్ భవనాన్ని మరమ్మత్తు చేసి నూతన భవనం ఏర్పాటు చేసే వరకు బీసీ హాస్టల్ విద్యార్థులను ఎస్సీ హాస్టల్‌లోకి మార్చాలని విద్యా సంఘాల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ జిల్లా అధికారి పుష్పలతకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్,, స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్, వీహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్ మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రంలోని గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన బీసీ హాస్టల్ భవనం శిథిలావస్థ ఉండడంతో హాస్టల్లో ప్రవేశం పొందేందుకు సానుకులంగా లేకపోవడంతో విద్యార్థులు వేరొక చోటకు వెళ్లే పరిస్థితి నెలకొందని అధికారులకు తెలిపారు. అధికారులు నూతన భవనం ఏర్పాటు చేసేంత వరకు ఎంపిడివో కార్యాలయం పక్కన ఉన్న ఎస్సీ హాస్టల్లో భవనంలోకి మార్చి హాస్టల్ విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా బీసీ సంక్షేమ జిల్లా అధికారి పుష్పలత ద్వారా జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, భరత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

నల్లబెల్లి, జూన్ 10, (ప్రభాతవార్త)



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి ఎం.అనురాధ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపియూపిఎస్ లెంకాలపల్లి పాఠశాలలో 35 మహిళా సంఘాల గ్రూప్ సభ్యులందరితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు 150మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలలో అత్యుత్తమమైన విద్యను అందించడంతో పాటు, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను గురించి వివరించడం జరిగింది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు, ఏపీఎం సునిత, ఏపీపీ చైర్‌పర్సన్ స్వరూప, వీవో సుల్తాన్, పాఠశాల ఉపాధ్యాయులు సి.ప్రవీణ్‌ప్రసాద్‌రావు, జకీర్ కృష్ణారెడ్డి, భారతి, లక్ష్మణ్, సీఆర్పీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.